సమస్యల సుడిగుండంలో.... గిరిజన గురుకుల పాఠశాల

➤ మిగతా 4వ పేజీలో..

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సెల్ఫీ దిగుతుండగా కాలుజారి కాలువలో.. శ్రమించి కాపాడిన స్థానికులు

➤ మిగతా 5వ పేజీలో..

సూర్యాపేట | శనివారం | 31-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 188 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# మహిళల భద్రతకు మరింత కఠినంగా చట్టాలు

### కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఆగస్ట్30( నిజం చెపుతాం న్యూస్ )

పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈనేపథ్యంలో దేశంలో మహిళల భద్రత కోసం ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర యోచన చేస్తోందని అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. 'అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలుచేయాలి. దేశంలో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనిపిస్తోంది. మహిళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీయమైనది' అని మంత్రి పోస్టు పెట్టారు. అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్.. మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీల భాగస్వామ్యం తమ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హరియాణా వంటి రాష్ట్రాల్లో లింగనిష్పత్తిలో మెరుగుదల కనిపించిదని చెప్పారు. 'స్వాతంత్ర్యం÷-ర తర్వాత.. ఈ దేశ అభివృద్ధిలో మహిళలకు తగిన ప్రాధాన్యం లభించలేదు. కానీ ఇప్పుడు ఈ పరిస్థితిలో అనూహ్య మార్పు వస్తోంది. దేశ భద్రతా బలగాల్లో మహిళల పాత్ర పెరుగుతుండటమే అందుకు నిదర్శనం' అని తెలిపారు. కొన్ని రోజుల క్రితం బెంగాల్‌లోని



ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై అఘాయిత్యం జరిగింది. ఆ మరుసటి రోజు ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసును కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేసింది. దీనిపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని విపక్షాలు, పలు సంఘాలు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తంచేస్తున్నాయి. ఈనేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అత్యాచారాల నిరోధకానికి కొత్త బిల్లు తీసుకురాబోతోంది. కఠిన నిబంధనలతో రూపొందిస్తున్న ఈ బిల్లు ప్రకారం దోషులుగా తేలిన వ్యక్తులకు మరణ దండన విధించే అవకాశం ఉంటుందని శాసనసభ వ్యవహారాల మంత్రి సోవన్‌దేబ్ ఛటోపాధ్యాయ్ వెల్లడించారు. బిల్లును సభలో సమగ్రంగా చర్చించి ఆమోదించడం కోసం సెప్టెంబరు 2 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు స్పీకర్ బిమన్ బెనర్జీ తెలిపారు.



## సుప్రీంకోర్టుకు సిఎం రేవంత్ బేషరతు క్షమాపణ

- న్యాయవ్యవస్థపై అత్యంత గౌరవం ఉంది
- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్30(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టుకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ విషయంలో తన కామెంట్లు న్యాయవ్యవస్థను ప్రశ్నించినట్టు ఆపాదించారని ఈ ట్వీట్‌లో వెల్లడించారు. వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. భారత న్యాయవ్యవస్థపై తనకు అత్యంత విశ్వాసం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన రేవంత్.. శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'నా వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్లుగా కొందరు ఆపాదించారు. పత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నా. న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల నాకు అపార గౌరవం, విశ్వాసం ఉన్నాయి. రాజ్యాంగం, దాని విలువలను విశ్వసించే నేను.. ఎన్నటికీ న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటా' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ముఖ్యమంత్రి ప్రకటనలను ఈ రోజు పత్రికల్లో చదివాం. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి చేయాల్సిన వ్యాఖ్యలేనా అవి? మేం రాజకీయపార్టీలను సంప్రదించో.. లేక రాజకీయాంశాల ఆధారంగానో ఉత్తర్వులిస్తామా?' అని ధర్మాసనం తీవ్రంగా ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలపై తాజాగా స్పష్టతనిచ్చారు.

## గుడ్లవల్లేరు ఘటన కలచి వేసింది

- ఆడపిల్ల తల్లిగా తనకూ భయమేసింది
- కాలేజీకి వెళ్లే పిల్లకు రక్షణ లేదా: వైఎస్ షర్మిల

విజయవాడ,ఆగస్ట్30( నిజం చెపుతాం న్యూస్ )

: గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ అమానవీయ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఒక ఆడబిడ్డ తల్లిగా ఈ ఘటన నన్ను తీవ్ర భయాందోళనకు గురిచేసిందని తెలిపారు. చదువు, సంస్కారం నేర్పాల్సిన విద్యాసంస్థలు.. పిల్లలకు ఏం నేర్పుతున్నాయోనన్న ఆలోచనలో పడేసిందని అన్నారు. ఉన్నత చదువుల కోసం ఆడపిల్లలను కాలేజీలకు పంపితే వారి మాన ప్రాణాలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే మరో నిదర్శనమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కాలేజిల్లో పర్యవేక్షణ కొరవడిందనడానికి ఇదే సజీవ సాక్ష్యమని అన్నారు. యాజమాన్యాల నిర్లక్ష్యానికి నిలవెత్తు దర్పణమని అన్నారు. కాసుల కక్కుర్తి తప్పా.. భద్రత ప్రమాణాలు గాలికొదిలేశారనే దానికి ఈ ఘటనే ఉదాహరణ అని మండిపడ్డారు. ఈ ఘటనపై సాధారణ విచారణ కాదు. ఫాస్ట్రాక్ విచారణ జరగాలని అభిప్రాయపడ్డారు. తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేసి సీనియర్ ఐపీఎస్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాత్ రూముల్లో కెమెరాలు పెట్టింది ఎవరో వెంటనే తేల్చాలని షర్మిల అన్నారు. రాజకీయ నాయకుడి కొడుకా.. కూతురా కాదు.. కెమెరాలులాంటి అఘాయిత్యానికి ఒడిగట్టాలంటే భయపడేలా చర్యలు ఉండాల్సిందేనని అన్నారు. బాత్ రూముల్లో రికార్డ్ అయిన ఏ వీడియో కూడా పబ్లిక్ కాకుండా చూడాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. వచ్చేవారం లోపు చర్యలు చేపట్టకపోతే కాలేజీని సందర్శించి.. విద్యార్థినులతో మాట్లాడుతానని తెలిపారు. వారు కోరుకున్నట్లు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరపున హామీ ఇచ్చారు.

## ట్రంప్‌ను ఓడించడానికి అంతా సిద్ధం

### తొలి ఇంటర్వ్యూలో కమలాహ్యారిస్



వాషింగ్టన్,ఆగస్ట్30(( నిజం చెపుతాం న్యూస్ )

అమెరికా ప్రజలు డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ అన్నారు. డెమోక్రాట్ల తరపున అధ్యక్ష అభ్యర్థిగా ఖరారైన తర్వాత ఆమె తొలిసారిగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అక్రమ వలసలపై తాను కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు. చమురు, సహజవాయువు నిక్షేపాలను వెలికితీసేందుకు మద్దతిస్తానని చెప్పిన హారిస్, తన ఉదారవాద లక్షణాలను మాత్రం విడిచిపెట్టలేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె ట్రంప్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన అమెరికన్లను, అమెరికన్ల శక్తి సామర్థ్యాలను తక్కువ చేసే అజెండాతో పనిచేస్తున్నారని ఆరోపణలు చేశారు. అలాంటి వ్యక్తిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని హారిస్ పిలుపునిచ్చారు. తాను అధికారంలోకి వస్తే కేబినెట్‌లోకి రిపబ్లికన్‌ను తీసుకుంటానని కమలా హారిస్ ఆసక్తికర ప్రకటన చేశారు. అక్రమ వలసలపై ఉదారంగా వ్యవహరించానని తనపై వస్తున్న ఆరోపణలను ఆమె కొట్టి పారేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ చమురు వెలికితీతను నిషేధించబోనని ఆమె స్పష్టం చేశారు. తద్వారా పెన్సిల్వేనియా వివాదానికి ఆమె తెరదించారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలుపోటములను ప్రభావితం చేసే కీలక రాష్ట్రాల్లోఇది కూడా ఒకటి. గాజా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇజ్రాయెల్ విషయంలో అధ్యక్షుడు బైడెన్ విధానాలను కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు. ఇదిలావుంటే డొనాల్డ్ ట్రంప్‌కు సొంత పార్టీ నాయకులు భారీ షాకిచ్చారు. సుమారు 200 మంది రిపబ్లికన్లు, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు మద్దతు ప్రకటిస్తూ లేఖ రాయడం ట్రంప్‌ను షాక్‌కు గురిచేసింది. అయితే వీరంతా జార్జ్ డబ్ల్యూ బుష్ హయాంలో వీరంతా ఆయనకు అనుకూలంగా పనిచేసినవారే కావడం గమనార్హం. ఫ్యాక్స్ న్యూస్ కథనం ప్రకారం వీరంతా 2020లో కూడా ట్రంప్ పోటీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలుస్తోంది. వీరంతా ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్మాణం చేశారు. ట్రంప్‌ని అధ్యక్షుడిగా ఎన్నుకుంటే ప్రజాస్వామ్యాన్ని కోలుకోలేని దెబ్బతీస్తారని ఆ లేఖలో హెచ్చరించారు. కమలా హారిస్‌తో మాకు సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నప్పటికీ, ఆ స్థాయిలో దేశానికి సేవ చేసే నాయకులు ఇంకెవరూ ప్రస్తుతం లేరని వారు లేఖలో పేర్కొన్నారు. ట్రంప్‌ను ఓడించడానికి జార్జ్ హెచ్ డబ్ల్యూ బుష్ మద్దతుదారులమతా ఒక్కటవుతామని హెచ్చరించారు.

## నాలుగోసారీ విజయం మాదే

- 2029 ఎన్నికల్లోనూ గెలిచి చూపిస్తాం
- గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో మోదీ సంచలన వ్యాఖ్య



ముంబయి,ఆగస్ట్30నిజం చెపుతాం న్యూస్ )

2029 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధించి రికార్డు సృష్టిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మోజార్టీ సాధించలేదని, దాంతో తాను ప్రజాదరణ కోల్పోయానని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారని అన్నారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోదీ.. 2029 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తామని పేర్కొన్నారు. '

ఇది ఐదో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్. 2029లో జరిగే సమావేశాలకూ వస్తాను. గతంలో భారత్‌కు వచ్చే విదేశీ అతిథులు ఇక్కడి సంస్కృతిక వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోయేవారు. కానీ, ప్రస్తుతం మాత్రం ఫిన్‌టెక్ పురోగతి చూసి ఆశ్చర్యపడుతున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విపక్షాలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవని, దేశ పురోగతి గురించి అనేక మంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ.. గత దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించిందని అన్నారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ, ఇటీవల ఎన్నికల్లో (2024) మాత్రం మెజార్టీ మార్కును (272 సీట్లు) సాధించలేకపోయింది. దీంతో ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మే 2029లో జరగనున్నాయి.

## పిఆర్టియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మోటె సత్తయ్య పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,ఆగస్టు30 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి 15,వ వార్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తూ పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో నడిపించే విధంగా చక్కదిద్ది ధంగా చదువు నేర్పిన తెలుగు ఉపాధ్యాయుడు మోటె సత్తయ్య శుక్రవారం పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొని సత్తయ్య చేసిన సేవలను కొనియాడారు. సత్తయ్య ఆయన సతీమణి సుజాత గార్లను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచారి,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్,ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య,బండమీద మల్లేష్,అంతటి విజయలక్ష్మి బాలరాజు,కొయ్యడ సైదులు,బొడిగె బాలకృష్ణ మరియు రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,మోగదాల రమేష్,పాశం సంజయ్ బాబు,రావుల స్వామి, కొండూరు వెంకన్న, పందుల రాజేష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండ కలెక్టరేట్ ముందు సిపిఐ ధర్నా కు పిలుపు- సిపిఐ నేత బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ఎండి సయ్యద్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పాల్గొని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన ధరలు ప్రజలపై భారం వేస్తున్నాయని, బజారుకుపోయే ప్రజలు డబ్బులు బస్తాల్లో వదిలించుకొని వస్తువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. ఈ క్రమంలో, సిపిఐ జాతీయ పిలుపుని అనుసరించి సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం 10:30 గంటలకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలను పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు: దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, మిర్యాలగూడ మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి మిర్యాలగూడ మండల కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, ఎస్.కె. షమీం, లింగంపల్లి సైదమ్మ, రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం చింతమల రాములు, ఏఐటీయూసీ నాయకులు రహీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ 2 రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలి

**బిజెపి నాయకులు జర్పుల వినోద్**



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు30 (నిజం చెపుతాం):అర్హులైన రైతులందరికీ 2 రెండు లక్షల రుణమాఫీ చేయాలి బిజెపి నాయకులు జర్పుల వినోద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి ఎన్నికల ముందు రైతు లకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని,అదే విధంగా షరతులు లేకుండా అర్హులైన వారందరికీ 2 రెండు లక్షల రుణమాఫీ చేయాలని,రుణమాఫీ కానీ రైతులంతా వ్యవసాయ అధికారులు,బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని,రైతులకు అవసరమైనన్ని కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కారంపై పోరాడే కేంద్రాలుగా ఉపయోగపడతాయి..

ఎర్రజెండా రాజ్యంలోనే ప్రజల బతుకులు మారుతాయి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 30(నిజం చెపుతాం)

కమ్యూనిస్టు కార్యాలయాలు రైతుల, వ్యవసాయ కూలీల, కార్మికుల,పేదల బతుకుల మార్పు కోసం,వారి హక్కుల కోసం పోరాడే కేంద్రాలుగా ఉపయోగపడతాయని ఎర్రజెండా రాజ్యంలోనే ప్రజల బతుకులలో మార్పు వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తెలియజేసినారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం ఫిలాయిపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కళ్ళెం వీరారెడ్డి స్మారక భవనం (సిపిఎం కార్యాలయం) ను తమ్మినేని వీరభద్రం ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ... అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేని అన్నారు. పాలకులు ప్రజలకు అందించవలసిన విద్య, వైద్యం సరిగా ఇవ్వకపోవడంతో అనేకమంది పేదలు నిరుపేదలు సబండ వర్గాలు కార్పొరేట్ విద్యా, వైద్యం పొందలేక విద్యకు దూరమవుతూ వైద్యం పొందకా ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఎర్ర జెండా నీడన పరిపాలన జరుగుతున్న దేశాలతో విద్య వైద్యం ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యం ప్రజలకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ప్రభుత్వము పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా లాభాలు వచ్చే రంగాలను అప్పజెప్తూ



నిరుద్యోగుల పుట్టలు కొడుతూ ప్రజల బతుకులతో కులం పేరుతో మతం పేరుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఆనాడు కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ పోరాటము మొదలుకొని నేటి వరకు దున్నేవాడికి భూమి కావాలని వేలాదికరాల భూములను పేదలకు పంచారని తెలియజేశారు.

గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో భూమిలేని పేదలందరికీ ఆనాడు 250 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను సాగు భూమి కోసం,ఇండ్ల స్థలాలు కోసం పంచారని, గ్రామంలో 20 సంవత్సరాల సిపిఎం పాలనలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపారని, కూలీ,భూమి,ఉపాధి, రైతాంగ సమస్యలపై రాజీ లేని పోరాటాలు నడిపిన చరిత్ర ఈ ప్రాంత సిపిఎం ఉన్నదని, ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా పక్షాన పేదలంతా నిలబడాలని వారు పిలుపునిచ్చా. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు జంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు,మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,గడ్డం వెంకటేష్, బొడ్డుపల్లి వెంకటేష్, వనం ఉపేందర్,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,అందెల జ్యోతి,కోట రామచంద్రారెడ్డి,ప్రసాదం విష్ణు,బీబీనగర్ సిపిఎం మండల కార్యదర్శి దాడి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,మండల నాయకులు నోముల కృష్ణారెడ్డి,లాలయ్య, కొటా రమేష్,కంజర్ల అశోక్,అందేల యాదయ్య,అందాల అశోక్,చుక్క రవి,పగిళ్ల మల్లారెడ్డి,పగిళ్ల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి కాలువలో ప్రమాదం: ధైర్య సాహసాలతో మహిళను రక్షించిన స్థానికులు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం న్యూస్)

నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద ఒక మహిళ ప్రమాదవశాత్తు కాలువలో పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి మిర్యాలగూడ వైపు ప్రయాణిస్తున్న ఒక కుటుంబం కాలువ వద్ద సెల్ఫీ దిగుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

లిప్రమాదం వివరాలు: ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, భర్త, తమ్ముడు, కూతురుతో కలిసి ఉన్న మహిళ ప్రమాదవశాత్తు కాలువలో పడింది. ఈ సంఘటనతో అక్కడున్న స్థానికులు వెంటనే స్పందించి, తాళ్ల సాయంతో మహిళను ప్రాణాలతో కాపాడారు. సుమారు 40 నిమిషాల పాటు శ్రమించి, చివరకు మహిళను రక్షించడంలో విజయవంతమయ్యారు. లిధైర్య సాహసాలకు ఉదాహరణ - జక్క బ్రదర్స్:లి ఈ ప్రమాదంలో మహిళను రక్షించడంలో ప్రధాన పాత్ర పోషించిన జక్క నాగయ్య, జక్క నాగరాజు అనే సాహసవంతుల గజలాపురం గ్రామానికి చెందినవారు. వీరు ఈ రక్షణ చర్యలో చూపిన ధైర్యం మరియు సమయస్ఫూర్తి వలన ఒక ప్రాణం నిలిచింది. స్థానికంగా వీరి సాహసం ప్రశంసకు గురైంది.



లిగత సంవత్సరంలోని మరొక సంఘటన:లి

జక్క బ్రదర్స్ ధైర్యం మరియు సమాజ సేవకి గత సంవత్సరం కూడా ఒక ఉదాహరణ ఉంది. గజలాపురం గ్రామానికి చెందిన మద్దిరాల వెంకట్ రెడ్డి తన పల్సర్ బైక్ ను కుక్కడం రైల్వేస్టేషన్ వద్ద ఉంచిన సమయంలో, రైలు నుండి దిగిన దొంగలు బైక్ ను దొంగిలించడానికి ప్రయత్నించారు. జక్క బ్రదర్స్ వెంటనే స్పందించి, దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

సమాజ సేవలో జక్క బ్రదర్స్ పాత్ర:లి

జక్క బ్రదర్స్ వారి గ్రామంలో పేదల కోసం కూడా ఎంతో కృషి చేస్తుంటారు. పేదల ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు బలవంతంగా ఆక్రమించే వారి మీద నిరంతరం పోరాటం చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం వీరి కర్తవ్యం. ఈ విధంగా వారు గ్రామంలో ఒక సామాజిక కార్యకర్తలుగా గుర్తింపు పొందారు.

లిజై భీమ్లి

ఈ సంఘటనలు మరియు జక్క బ్రదర్స్ సాహసాలు వీరికి మరింత గౌరవాన్ని తెచ్చాయి. వేములపల్లి కాలువలో జరిగిన ఈ సంఘటన వారి ధైర్యం మరియు సమాజ సేవకు ఒక ప్రాముఖ్యమైన ఉదాహరణగా నిలుస్తుంది.



## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల డిమాండ్: డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా గుర్తించాలి -నల్ల బ్యాడ్జీలతో నిరసన



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం న్యూస్)

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్ర ఉద్యోగులు, శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పదవరోజు ఏరియా హాస్పిటల్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. తమను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా గుర్తించి వేతనాలను రూ. 22,750కు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 17 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నప్పటికీ, ప్రభుత్వం గానీ, ఆరోగ్యశ్రీ అధికారులు గానీ, తమ సమస్యలను పరిష్కరించే హామీ ఇవ్వకపోవడంతో నిరసనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. వేతన సవరణలో న్యాయం చేయకపోతే, సెప్టెంబర్ 2, 3 తేదీల్లో హైదరాబాద్ ట్రస్ట్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన సుజాత, రామగిరి సుధాకర్, చందాల ఇందిరా రాణి, కందుల సాలయ్య, పేరెల్లి శేఖర్, కంపసాటి నాగరాజు, బసిరుద్దిన్, జుబేదా, సునీత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి గ్రామం ఉద్యమ కేంద్రంగా మారాలి: జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో కామ్రేడ్ మైనం కిషన్ రావు గారి 34వ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులను ఒడిచి పట్టుకోవాలంటే ప్రతి గ్రామం ఒక ఉద్యమ కేంద్రంగా మారాలి” అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం గ్రామస్థాయిలో ప్రజల సంఘీభావంతో ఉద్యమాలు జరగాల్సిన అవసరం ఉందని, అటువంటి ఉద్యమాల ద్వారా మాత్రమే పాలకులు తమ తప్పులను సరిదిద్దుతారని ఆయన పేర్కొన్నారు.

## మల్లారెడ్డిగూడెం లో పాము కాటుకు ఎద్దు మృతి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 30(నిజంచెవుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండలం మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుర్రీ బుచ్చయ్య,తండ్రి తిరుపతయ్య,వ్యవసాయం జీవనాధారంగా బ్రతుకెళ్ల దీస్తున్న కడు బీద కుటుంబానికి చెందిన వాళ్ళు. బుచ్చయ్య,భావి వద్ద వ్యవసాయ ఎద్దుకు పాము కాటు వేయడంతో మరణించడం జరిగినది.ప్రభుత్వం తరుపున రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు కోరారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



ఆలేరు ఆగస్టు 30 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మంతపురి గ్రామానికి చెందిన గుళ్ళపల్లి కావ్య అనారోగ్యం కారణంగా బుధవారం నాడు మరణించడం జరిగింది.వారికి ముగ్గురు అమ్మాయిలు తల్లిని కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి బండారి ప్రసాద్ ముదిరాజ్ పరామర్శించి మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి 50 కిలోల బియ్యాన్ని ప్రసాద్ తన పాప వత్సల పుట్టిన రోజు సందర్భంగా వారికి అందివ్వడం జరిగింది.మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఈ కార్యం చేయడం జరిగిందని ప్రసాద్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారి రాములమ్మ,కావ్య కుటుంబ సభ్యులు,బందువులు,గ్రామ ప్రజలు పేరపు కొమురయ్య,దంతూరి వెంకటేష్,శ్రీను,శ్రీకాంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.కావ్య కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు,బందువులు ప్రసాద్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన పసుపునూరి వీరేశం

ఆలేరు ఆగస్టు 30 (నిజం చెపుతాం)

సికింద్రాబాద్ రైల్వే నిలయం కార్యాలయం వద్ద జనరల్ మేనేజర్ అరుణ్ జైన్ ను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం నాడి కలిసి ఆలేరులో మచిలీపట్నం ఎక్స్ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ మరియు పుష్పుల్ ట్రైన్ లు రెండవ ట్రిప్పు ఆలేరులో హాల్టింగ్ ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం పట్ల అఖిల పక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగస్వామి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 30, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన పిఎసిఎస్,డైరెక్టర్ ఉప్పల కృష్ణ,నూతన గృహప్రవేశం కార్యక్రమం గజ్జి స్వామి కాలనీ హయత్ నగర్,చేశారు.ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఈ కార్యక్రమంలో గోల్కొండ అంజయ్య,ఉప్పల యాదగిరి, పున్నం యాదగిరి,రాచకొండ రమేష్,గోల్కొండ వెంకటేష్,చిలక రాజు శీను,రాచకొండ చిన్న రమేష్,ఉప్పల నాగరాజు,వెల్లంకి వెంకటేష్,బంగారు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు



**మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరామల్ల శ్రీశైలం గౌడ్**

రిపోర్టర్ కృష్ణ,తేరట్పల్లి,ఆగస్టు30( నిజంచెపుతాం):మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు టేరెట్పల్లి,మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్, మండలం నాయకులు వీరమల్ల శ్రీశైలం గౌడ్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నాడని తెలంగాణలో శక్తివంతమైన నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ ప్రభుత్వ నాయకత్వంలో తమదైన ముద్ర వేశారని,మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరమల్ల శ్రీశైలం గౌడ్, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగాం గ్రామంలో బోనాలు తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ముద్దంగులు నరసింహ్మ,వట్టి కోటి శేఖర్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 30, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో బోనాలు,తొట్టెల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ముద్దంగుల నరసింహ్మ,వట్టి కోటి శేఖర్,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మ,పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనగాం మాజీ ఎంపీటీసీ,బెల్లంకొండ శంకరయ్య,మాజీ వార్డు నెంబర్ బెల్లంకొండ నరసింహ్మ,గ్రామ ప్రజలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతులు సైనికులై ఉద్యమించాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 30(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి శుక్రవారం రోజు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సంచార జాతులకు రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలి వారికి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి రాజకీయ ప్రాధాన్యత ఇస్తూ ఎటువంటి రుసుము లేకుండా పోటీ చేసే అవకాశం కల్పించాలి 500 కోట్లతో సబ్లాంట్లు ఏర్పాటు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సంచార జాతకులకు హామీ ఇవ్వడం జరిగింది, కానీ ఏ ఒక్క హామీ ఇంత వరకు కూడా అమలు కాలేదని తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేశారు. సంచార జాతకులు ప్రభుత్వం రెండు శాతం రిజర్వేషన్లు అమలు చేసి అలాగే వారికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామ పంచాయతీ,జడ్పిటిసి,సహకార ఎన్నికల్లో గాని ఎటువంటి రుసుములు లేకుండా పోటీ చేసే అవకాశం కల్పించాలని అన్నారు సంచార జాతులు నేడు సామాజికంగా భౌతికంగా ఆర్థికంగా విద్యా ఉపాధి ఉద్యోగ రాజకీయంగా అన్ని రంగాల్లో కూడా అత్యంత వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేడు భారతదేశంలో వెనుకబడిన వారు ఉన్నారు.అంటే కేవలం సంచార జాతకుల అని తెలిపారు. సంచార జాతకుల యొక్క దుస్థితి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాక ఆర్థికంగా సామాజికంగా దీనమైన స్థితిలో దుర్బలమైన జీవితం అనుభవిస్తూ దయనీయమైన స్థితిలో ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వారికి 500 కోట్లతో సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 31వ తేదీన జరిగే సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## సింగారంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మునుగోడు ఆగస్టు 30 (నిజం చెబుతాం): సింగారం గ్రామానికి చెందిన నేరటి శ్రీకాంత్ కూతురు మహాలక్ష్మికి 38 వేలు, అదేవిధంగా మునగాల ప్రేమ్ కుమార్ భార్య మమతకు 10 వేలు, మునగాల యాదమ్మకు 16 వేల రూపాయల చొప్పున సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. ఇటీవల అనారోగ్యనికి గురై ప్రైవేటు హాస్పిటల్స్ లో చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మాజీ సర్పంచులు జిల్ల లక్ష్మమ్మవెంకటేశం , పోగుల జానకిప్రకాశ్, ఉప్పునూతల రమేష్, అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు కాంగ్రెస్, సీపీఐ నేతలు, కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు లబ్ధిదారులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. సైదులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో భరోసానిస్తుందన్నారు. లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను వెంటనే అందించేలా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్టి వెంకట్ రెడ్డి, దేశెట్ట పేర్కొన్నారు...

## గ్రామాభివృద్ధికి సహకరించాలి



వలిగొండ ఆగస్టు 30 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామాభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేసి సహకరించాలని శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం కోరారు. భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి నియోజకవర్గ నీటి పారుదల శాఖ పనితీరుపై జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆయన పాల్గొని నిధులు కేటాయించి గ్రామంలోని పెండింగ్ పనులను పూర్తి చేయించాలని కోరారు.

## చిన్న పరిశ్రమలే దేశానికి వెన్నెముక

**నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 30(నిజం చెపుతాం)

చిన్న తరహా పరిశ్రమలే దేశానికి వెన్నెముక గా నిలిచి,దేశ సర్వతోముఖాభివృద్ధికి



తోడ్పడుతాయని నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం "స్కిల్ ఇండియా" సహకారంతో ఏర్పాటు చేసిన విద్యార్థుల శిక్షణా,అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో 2021 నుండి ప్రతి ఏటా ఆగస్టు 30న జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడం,ఆర్థిక సహాయం అందించడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించతో పాటు, దేశాన్ని ఆర్థికంగా అగ్ర భాగాన నిలబెట్టవచ్చని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ సఫల్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సీనియర్ రీసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ మాట్లాడుతూ..కొన్ని దశాబ్దాల క్రితం ఇన్ఫోసిస్, రిలయన్స్ సంస్థలు కూడా చిన్న తరహా పరిశ్రమలు గానే ప్రారంభమై నేడు టాప్ టెన్ లో నిలిచాయన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, పరిశ్రమల స్థాపనలో, మరియు స్వయం ఉపాధి అవకాశాలకు ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు. పరిశ్రమల స్థాపనలో విద్యార్థులకు శిక్షణా మరియు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్,నవభారత్ కళాశాల అధ్యాపకులు ఫూల్ చంద్,సంతోష్ కుమార్,రీసోర్స్ పర్సన్లు వగ్గు క్రిస్టోఫర్,కొడారి వెంకటేష్,మాటూరి దశరథ,మహిపాల్ , హరిబాబు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా చందేపల్లి ముద్దు బిడ్డ ప్రొఫెసర్ ఎర్ర జహంగీర్



మోటకొండూరు: ఆగస్టు(నిజం చెపుతాం)

మోటకొండురు మండల పరిధిలోని చందేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర జహంగీర్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ (అధిపతి)గా నేడు ప్రొఫెసర్ వై.జహంగీర్ (మాదిగ) పదవి బాధ్యతలు స్వీకరించారు. 50 ఏళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో దళిత ముద్దుబిడ్డ దళిత వర్గాల మార్గదర్శకులు ఎర్ర జహంగీర్ మాదిగ మొట్టమొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నా సీనియర్ ప్రొఫెసర్లు మరియు ప్రొఫెసర్లు మరియు నా సహోద్యోగులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులవడం నాకు ఒక గొప్ప అవకాశం భావిస్తునని అని,నా విభాగానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనుబంధ కళాశాలలు మరియు రీసెర్చ్ స్కాలర్లు మరియు విద్యార్థుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా ప్రొఫెసర్ వై జహంగీర్ మాదిగ నియామకం కావడంతో చందేపల్లి గ్రామంలోని పెద్దలు,యువకులు, గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## పారుపల్లిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ

**అంబేద్కర్ బాటలో పయనించాలి..జూకంటి ప్రవీణ్ కుమార్, మోత్కుపల్లి పవీణ్**



రాజపేట,ఆగస్టు30( నిజంచెపుతాం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా భూమి పూజ కార్యక్రమాన్ని జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో పారుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత,బహుజన సంఘాల నేతలు మోత్కుపల్లి ప్రవీణ్,జూకంటి ప్రవీణ్ కుమార్,మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన ఓటును ఆయుధంగా మల్చుకొని రాజ్యాధికారానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోజై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవీందర్, కార్యదర్శి భూపతి బాలకృష్ణ, కోశాధికారి భూపతి వెంకటేష్, తాళ్లపల్లి బాలరాజ్ ,సభ్యులు చిన్న బాబురావు భూపతి సుధాకర్ భూపతి బాలరాజ్ భూపతి పరమేష్ తాళ్లపల్లి శ్రీకాంత్ తాటికాయల సిద్దులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి తాజా మాజీ ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి సర్పంచ్ ఎడ్ల స్వరూప రాణి రామచంద్ర రెడ్డి ఎక్స్ సర్పంచ్ సితాల వీరయ్య ఎక్స్ సర్పంచ్ గౌరవ బక్కయ్య ఎక్స్ ఎంపిటిసి రావుల బాలరాజ్ చీర మహిపాల్ భూపతి బాలరాజ్ మోటే బాల మల్లేష్ తాడూరి రవి జూకంటి జానకి రాములు ఎండి అస్గర్ జితేందర్ రెడ్డి భూపతి భరత్ కుమార్ భూపతి దుర్గేష్ ప్రముఖులు గ్రామస్తులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తంగడపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మోటె సత్తయ్య పదవి విరమణ కార్యక్రమం



ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్,ఆగస్టు30 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు మోటె సత్తయ్య(ఎస్ఎ తెలుగు)41 సంవత్సరాలు ఉద్యోగ విధులు నిర్వర్తించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు.ఈ ఉద్యోగ విరమణ అభినందన సభకు ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, ప్రభుత్వం కూడా విద్య, వైద్య రంగాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని తెలియజేశారు.పదవీ విరమణ పొందిన మోటే సత్తయ్యను ఉద్దేశించి ఉపాధ్యాయ లోకానికి మార్గదర్శకుడని 41 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికి సేవ చేసి ఎంతోమంది విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని,వారు పనిచేసిన పాఠశాలలలో విద్యార్థుల కోసం, పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని,విద్యారంగానికే కాకుండా సమాజం కోసం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సత్తయ్య వారికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువు,పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యలకు మాతృ మరియు గురు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య,అంతటి విజయలక్ష్మి బాలరాజు, ఏపీపీసీ చైర్మన్ ఊదరి పద్మ,సభాధ్యక్షులు, పాఠశాల జిహెచ్ఎం డి.భార్గవి,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జలిగా రామ్మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి డి.వెంకటయ్య, నాయకులు బల్ల ఉపేందర్,కరుణాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,మాజీ రైతు రుణ విమోచన కమిటీ చైర్మన్ నాగూర్ వెంకన్న,నోడల్ అధికారి నర్సింగరావు పిఆర్టియు నాయకులు మాధవరెడ్డి,భాస్కర్, యాదయ్య,బిక్కు, ఉపేందర్,కమలాకర్ రెడ్డి,నర్సయ్య,బివి రావు,ఏవి లింగయ్య, సరళ,రమాదేవి, యాదయ్య,ప్రతిమ పద్మావతి,మంగ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ కోట కరుణాకర్ గారికి మర్యాదపూర్వకంగా సన్మానము



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెపుతాం న్యూస్)

నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలో కొత్తగా నియమితులైన వన్‌టౌన్ సీఐ కోట కరుణాకర్ గారిని ఈ రోజు పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ గారు, పట్టణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు సికిందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంటు రమేష్, గాదెన బోయిన శ్రీనివాస్ తదితరులు కోట కరుణాకర్ గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా నియమితులైన సీఐగా కోట కరుణాకర్ గారు పట్టణానికి మంచి సేవలందిస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వలిగొండలో ఘనంగా కాటమయ్య బోనాలు



వలిగొండ ఆగస్టు 30 (నిజం చెపుతాం)

వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం కాటమయ్య బోనాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కాటమయ్య స్వామి బోనాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో గౌడ కులస్తులు కాటమయ్యకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా పట్టణ కేంద్రంలో మహిళలు పసుపు కుంకుమ వేప కొమ్మలతో అలంకరించిన బోనం కుండలను నెత్తిన పెట్టుకొని భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రధాన విధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండూరు అజయ్ కుమార్ గౌడ్, మారగోని మల్లయ్య, పబ్బు భాస్కర్ మాజీ సర్పంచ్ పప్పు ఉపేందర్ బోస్, కొండూరు బాలరాజు, మెడికల్ షాప్ భాస్కర్ గౌడ్ ,పబ్బు స్వామి గౌడ్, మారగోని సత్యనారాయణ గౌడ్, మునుకుంట్ల ధనంజయ, బత్తిని దేవేందర్ గౌడ్, కొండూరువెంకటేశం,రాగిరు మధు, కాసుల వెంకన్న,బత్తిని సైదులు గౌడ్, పల్సం రాజు గౌడ్ , బత్తిని పాండుగౌడ్ ,మారగోని బిక్షపతి గౌడ్, బత్తిని పెద్ద నాగేష్ గౌడ్,మారగోని శ్రీనివాస్ గౌడ్, సెట్టయ్య, బత్తిని వరుణ్ గౌడ్, బత్తిని చిన్న నాగేష్, కొండూరు సాయి, గుండాల సాయి, పోలగోని నరేష్ గౌడ్ , ,విష్ణు గౌడ్, గోధ రంజిత్ గౌడ్ ,బత్తిని వెంకట్ చిన్న గౌడ్ ,మరియు గౌడ బంధుమిత్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు తోడుగా నిలబడాలి...

ధర్మార్జున్



సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్

ప్రతి తెలంగాణ జన సమితి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు తోడుగా ఉంటూ ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందేట్లుగా చూడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తెలంగాణ జన సమితి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈరోజు సూర్యాపేట పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టి ఓడించడంలో క్రియాశీలక పాత్ర పోషించినటువంటి పార్టీ శ్రేణులు నేడు జన సమితి పార్టీ మద్దతు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకం ప్రతి లబ్ధిదారునికి చేర్చే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు సెప్టెంబర్ 1 నుండి 25వ తారీకు లోపు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభ్యత కార్యక్రమాన్ని చేపట్టి బలమైన పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పరిశీలనకు నియోజకవర్గస్థాయిలో ఐదుగురు సభ్యులతో సబ్ కమిటీని ప్రకటించారు ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్ల రమాశంకర్ అధ్యక్షుడు వహించగా యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు పానుగోటి సూర్యనారాయణ పార్టీ మండలాల అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి సుమన్ నాయక్ పలికి రాజు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చల కొర గోపి లీగల్ సెల్ నాయకులు శ్రీనివాస్,సతీష్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ పట్టణ మైనార్టీ సెల్ కన్వీనర్ ఫరీరుద్దీన్ ఎస్టీ సెల్సి జిల్లా కార్యదర్శి మల్సూర్ నాయక్ , శ్రీను నాయక్, ఏనుగుమదుసూధన్ రెడ్డి గోపి ,యాకూబ్ రెడ్డి,జగన్ తదితరులు పాల్గొన్నారు

## జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శ్రీను డిమాండ్ మతంపల్లి మండల**



**పరిధిలోని పెదవీడు గ్రామంలోలి**

సూర్యాపేట్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్

గ్రామపంచాయతీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం చేస్తున్నటువంటి కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి వారు గ్రామాలలో అనేక పారిశుద్ధ్య పనులు చేస్తూ వారు చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జిపి కార్మికుల బ్రతుకులు మారతాయని కార్మికులు ఎంతగానో ఆశించారు కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న వారికి జీతాలు రాక నాలుగైదు నెలలు అవుతున్న కార్మికులు జీతాలు వచ్చినా రాకున్నా విధులు నిర్వహించడం తప్పడం లేదని అసలే సీజన్ వ్యాధులు విపరీతంగా గ్రామాలలో వస్తున్నప్పటికీ వారు పారిశుధ్యం చేయక తప్పని పరిస్థితి అయినా ఈ ప్రభుత్వ స్పందించి గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిఐటి జిల్లా కమిటీ సభ్యుడు షేక్ రన్మియా. సంఘ అధ్యక్షుడు భూక్యా సైదా నాయక్ మామిడి అంజయ్య గురవారెడ్డి దేవానందం ఇంటి రవి సంతోష్ నాగలక్ష్మి పాండు నాయక్ బాల సూరి సత్తయ్య కోటేశ్వరరావు నాగుల మేర కోటేశ్వరి రహీం తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన చైర్ పర్సన్, వైస్ చైర్మన్...



సూర్యాపేట జిల్లా ప్రతినిధిఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్

హుజూరాబర్ నగర్ పరిధిలో భాగంగా 25వ వార్డులో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి మరియు వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి,4 వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరావు,25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్ర శేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఒకేసారి రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, రుణమాఫీ కాని వారు ఎటువంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, తప్పనిసరిగా రుణమాఫీ జరుగుతుందని, రుణమాఫీ ఒకేసారి చేస్తే తట్టుకోలేని ప్రతిపక్షాలు లేనిపోని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాయని, కొత్త రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వనున్నట్లు, ఈనెల సెప్టెంబర్ 17 నుండి పది రోజులపాటు ప్రజల వద్ద నుండి రేషన్ కార్డు మరియు హెల్త్ కార్డు కొరకు ప్రజా పాలన నిర్వహించుచున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు శాంక్షన్ అయిన లబ్ధిదారులు బుడిగ భారతమ్మ, దగ్గుపాటి రాణి తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ సచివాలయం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్

ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక అభివృద్ధి పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎక్సైజ్ %డ%పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డిపలు అంశాలపై అధికారులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డిదేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుతామన్నారు..

# సమస్యల సుడిగుండంలో.... గిరిజన గురుకులం పాఠశాల.

- **ఇరువురి విద్యార్థులకు కరెంట్ షాక్ తగిలిందని తల్లిదండ్రుల ఆవేదన**
- **వాటర్ ప్లాంట్ అందుబాటులోకి రాక విద్యార్థుల కష్టాలు.**
- **కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బాత్రూం డోర్లకు కరెంట్ షాక్ తగలడంతో విద్యార్థులు భయం గుప్పెట్లో...**

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను అభివృద్ధి చేస్తూ పేద విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్న తరుణంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఒక ప్రక్క వాటర్ ప్లాంట్ సమస్యతో మంచినీటి సమస్య, మరొక ప్రక్క బాత్రూములు టాయిలెట్ బ్లాక్ లో డోర్లకు కరెంట్ షాక్ రావడంతో భయాందోళనలో విద్యార్థులు. గత కొంతకాలంగా వాటర్ ప్లాంట్ అందుబాటులోకి రాకుండా విద్యార్థులు కష్టాలు పడుతున్నారు. దీనికి తోడు ఈ ఉదయం పాఠశాల పరిసర ప్రాంతంలో, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇరువురి విద్యార్థులకు స్వల్పంగా బాత్రూం డోర్లకు కరెంట్ వచ్చి, కరెంట్ షాక్ తగిలినట్టు సమాచారం. దీనితో ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రుల దృష్టికి తీసుకుపోయినట్లు తెలుస్తుంది. గడిచిన కొన్ని నెలలుగా పాఠశాలలో విద్యార్థులు మంచినీటి వసతి అందుబాటులోకి రాకపోవడంతో ప్రతిరోజు నాన ఇబ్బందులు గురి అవుతున్నారు.. ఈ విషయంపై గతంలోని ప్రిన్సిపాల్, జిల్లా ఉన్నతాధికారులకు ఏకంగా విద్యార్థుల విద్యార్థి తల్లిదండ్రులు మొరపెట్టుకున్నారు. మళ్లీ తిరిగి ఈ సంవత్సరం విద్య ప్రారంభ దశలోనే కొన్ని సమస్యలు రావడం అవి తీరుతున్న తరుణంలో మళ్లీ సమస్యలు నెలకొనడం గురుకుల పాఠశాల కొత్త ఏమీ కాదు. సమస్యలకు తగ్గట్టుగా జిల్లా నుండి పూర్తిస్థాయిలో నిధులు రాకపోవడంతో గురుకులం సంబంధిత సిబ్బందికి మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు చందంగా మారింది. జరుగుతున్న సంఘటన పట్ల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా శ్రద్ధ వహించి గురుకుల పాఠశాల తనిఖీ చేసి, తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించవలసిందిగా విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జరుగుతున్న సంఘటన పట్ల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అపర్ణను ప్రశ్నించగా, దాటు వేసే సమాధానం తెలియజేశారు...

## ఓటర్ లిస్టు వార్డుల సవరణ కార్యక్రమంలో బి ఎల్ ఓ లకు కార్యదర్శులకు ఆర్డీఓ అవగాహన



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం:

మండల కేంద్రం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్టు వార్డుల సవరణ కార్యక్రమంలో శుక్రవారం సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా సెప్టెంబర్ 6 డ్రాప్ ఓటర్ లిస్ట్ తయారుచేసి వార్డుల వేజుగా విభజన చేసి ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని బి ఎల్ ఓ లకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న వారి పేర్లు గతంలో వారి కుటుంబ సభ్యుల స్థానంలో వార్డులో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు పెరిగిన ఓటర్లను గతంలో ఉన్న వార్డులలో సవరణ చేయాలని ఓటర్ లిస్టు ఆన్లైన్లో పొందుపరుస్తున్నప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారావతులాలు నాయక్, మండల అభివృద్ధి అధికారి జన్జనాల వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ దాసరి సంజీవ, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు....

## స్పీడ్ ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావులి



సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెబుతాం న్యూస్

తెలంగాణ రాష్ట్ర టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి కొత్త పాలసీ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఇతర రాష్ట్రాల్లోని బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయడంతో పాటు ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వీటితోపాటు హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయడం సహా హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.వనరుల అభివృద్ధికి అవసరమైనచోట పీపీపీ విధానాన్ని అవలంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మద్యం మత్తులో యువత పడవద్దు... భవిష్యత్ అంధకారం చేసుకోవొద్దు..



వాడ పల్లి నర్సింహా రావు
%జ ×% ఆఫ్ పోలిస్ కొత్తూరు
పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం:

యువత మద్యం మత్తులో పడి బంగారు జీవితాన్ని పాడు చేసుకోవొద్దని భక్తల్లా పురం గ్రామానికి చెందిన కొత్తూరు సి ఐ వాడపల్లి నర్సింహా రావు యువతకు హిత బోధ చేశారు.భక్తాల్ల పురం గ్రామం లో చైతన్య వేదిక ఆద్వర్యం లో మధ్య పానీయాలు యువత పై ప్రభావం అనే అంశంపై చర్చా గోష్టి గురువారం రాత్రి జరిగిందీ..ఈ చర్చా వేదిక కార్యక్రమానికి చైతన్య వేదిక భక్తాల్ల పురం కన్వీనర్ నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యతన జరిగిందీఈ సందర్భంగా వాడ పల్లి నరసింహ రావు మాట్లాడుతూ దేశం లోనే అత్యధిక సైబర్ నేరాలు తెలంగాణా రాష్ట్రం లో జరుగుతున్నాయని, మద్యం మత్తులో యువత బెట్టింగ్ లాంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అయన తెలిపారు... తెలంగాణా రాష్ట్రానికి ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, బీహార్, బెంగాల్ నుండి యువకులు ఉపాధి కొరకు వచ్చి కష్ట పడి సంపాధించుకుంటుంటే మన యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి తల్లీ దండ్రులకు బారంగా మారుతున్నారని అయన అవేదన వ్యక్తం చేశారు.... ఒక రోజుకు ఇప్పటి లెక్క ప్రకారం ఆరు కోట్ల రూపాయల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు...కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్తా చట్టాల ప్రకారం బెయిల్ వచ్చే పరిస్థితి లేదన్నారు... యువతా తప్పుడు పద్ధతులు మానుకొని ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని కష్ట పడి కుటుంభానికి ఆసరా ఉండాలన్నారు... గంజాయి వ్యాపారం చేస్తూ ఈజి మణి లాంటి ఆలోచనలకు దిగుతున్నారని , చట్టానికి దొరక కుండా తప్పించుకొనే పరిస్థితి లేదన్నారు... చదువుకునే వయస్సులో చదువు మీదనే దృష్టి పెట్టీ ఉద్యోగాలు సాధించు కొవొచ్చనన్నారు..

సూర్యాపేట పట్టణ మాజి ఐ ఎం ఏ కార్యదర్శి డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ పేద వర్గాల నుంచి వచ్చిన మెరిట్ విద్యార్థులకు,ఉద్యోగార్థులకు చైతన్య వేదిక ద్వారా అన్నీ రకాల సహకారాన్ని అందించేందుకు సూర్యపేట పట్టణం లో నీ సుప్రజా హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు...

డాక్టరు యర్రం శెట్టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి బ్రతుకు మీద విరక్తి తో ఆత్మ హత్యలకు పాల్పడి కుటుంబాలకు తీరని బాధలకు గురి చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు..

మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు ,చైతన్య వేదిక సభ్యులు జుట్టుకోండా గణేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామం లోని యువకులు మద్యం మత్తుకు బానిసలు కాకుండ నెల కొక సారి అవర్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు.. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి మద్యం వద్దు- చదువే ముద్దు చెడు వ్యసనాలు కుటుంబాలకు భారాలు ఆత్మ హత్యలు వద్దు కుటుంబాలను బజారు పాలు చెయ్య వద్దు అని నినాదలతో ప్రతిజ్ఞ చేశారు..ఈ కార్యక్రమంలో బుస్సా రామయ్య, నెమ్మాది అడివయ్య,సామజిక సేవా కార్యశీలుడు వీరయ్య బుస్స, నావేవల్లి రాజేందర్, బాధే వీరేష్, మురళీ, మచ్చ సైదులు, జ్యోతిబస్, సతీష్ నెమ్మాది ప్రజా నాట్య మండలి కళాకారులు యాతకుల ప్రవీణ్, సిరపంగి సోమన్న, నెమ్మాది వీరా బాబు, యాకూబ్,తదితరులు పాల్గొన్నారు... ప్రజా నాట్యమండలి కళాకారులు పాడిన పాటలు యువతను బాగ ఆకట్టుకున్నాయి...

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.




సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలులి
తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడు మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని, ఉన్నతమైన ఉద్యోగాలు పొందవచ్చు అని సీఐ శ్రీను నాయక్, ఎస్సై ఏడుకొండలు అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతి దేవి స్మారకర్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను గురువారం ఎమ్మెల్యే మందల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించగా,శుక్రవారం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి విద్యార్థులతో కబడ్డీ ఆడి రెండవ రోజు ఆటలు ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు సీఐ, ఎస్సై చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని, క్రీడలు రేపటి తరానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే ముందు భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...తన తాత అయినా దాయం రాజిరెడ్డి స్మారకార్థం తన తండ్రి దాయం విక్రం రెడ్డి కొన్ని సంవత్సరాలుగా జిల్లా స్థాయి క్రీడలను మన వెంపటి గ్రామంలో నిర్వహించగా, అట్టి క్రీడలలో నైపుణ్యం పొంది ఎంతోమంది మన గ్రామం నుండి ఉద్యోగాలు సాధించారని అదే స్ఫూర్తితో క్రీడాకారులకు కళాకారులకు తమ వంతు కుటుంబ సభ్యుల సహకారం ఎప్పుడూ గ్రామానికి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ క్రీడలను ఏస్ జి ఎఫ్ మండల చైర్మన్, ఎంఈఓ బోయిన లింగయ్య సూచనలతో ఫిజికల్ డైరెక్టర్ ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి కొండగడుపుల యాకయ్య వ్యవహారకులుగా ఉంటూ వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు సూచన లిస్తూ చక్కటి ఆటలు ఆడించారని అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామ నర్సమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

## చేయూత పథకం పోలీస్ కుటుంబాలకు అండ : ఎస్పి, సన్ ప్రీత్ సింగ్ ఐపియస్



సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతా%శీ% న్యూస్

పోలీస్ శాఖలో సిబ్బంది కోసం అమలు చేస్తున్న చేయూత పథకం వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నదని జిల్లా యస్.పి సన్ ప్రీత్ సింగ్ %×పూూ% అన్నారు. సూర్యపేట జిల్లా పోలీసు అడ్మినిస్ట్రేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస రెడ్డి అనారోగ్యంతో ఆకాలంగా మృతిచెందారు. పోలీసు కుటుంబ సంక్షేమంలో భాగంగా శ్రీనివాస్ రెడ్డి కుటుంభ సభ్యులకు కు రెండు లక్షల రూపాయల చెక్కును చేయూత పథకం ద్వారా జిల్లా పోలీసు కార్యాలయం నందు ఈరోజు ఎస్పీ అందచేశారు. ఈ చేయూత పథకానికి ప్రతి నెల విరాళాలు అందిస్తున్న జిల్లా సిబ్బందిని అభినందిస్తున్నాము అని తెలిపినారు.

కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ గౌడ్, %ూూ% మంజు భార్గవి, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, %=ూ×% సాయిరాం ఉన్నారు.

## మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించిన ఎస్ ఐ పెరిక రవీందర్



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెబుతాం:

మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ పదార్థ తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 30 31 తేదీలలో జరుగనున్న మండల స్థాయి క్రీడోత్సవాలను పెన్ పహాడ్ ఎస్సై పెరిక రవీందర్ శుక్రవారం ప్రారంభించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహ కారుగ్యాన్ని చదువులో పై ఏకాగ్రతను నిశిత పరిశీలన శక్తిని పెంపొందించడంతో పాటు విద్యార్థులకు చక్కని క్రమశిక్షణ బాధ్యత గల ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతాయి అన్నారు వివిధ ప్రభుత్వ విద్యాలయాల్లో ఉద్యోగాలలో క్రీడాకారులకు రిజర్వేషన్లు కూడా కల్పించి అవకాశాలు ఉంటాయని మండల విద్యాధికారి నకరేకంటి రవి పేర్కొన్నారు .మండల నోడల్ అధికారి మరియు కన్వీనర్ శ్రీ వస్త్రామ్ నాయక్ లు మల్లారెడ్డి ప్రభాకర్ పర్యవేక్షణలో ఫిజికల్ డైరెక్టర్లు రవికుమార్ సునీత ప్రమీల నిర్వహణలో జరగనున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు పెంపహాడ్ మండల కేంద్రంలో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ మోడల్ స్కూలు పాఠశాలల్లో విద్యార్థులు పాల్గొంటున్న ఈ క్రీడోత్సవాలలో బాలికల విభాగంలో కబడ్డీ వాలీబాల్ కోకో క్రీడల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని వారన్నారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయ బృందము రాములు, వెంకటేశ్వర్లు, బిక్షం, మహబూబ్ అలీ, పవిత్ర, రాజ్యలక్ష్మి, విజయ కుమారి, నాగమణి, శ్రీధర్, హనుమంతు, ఆనంద భాస్కర్ ,మనోహర్, కృష్ణయ్య ఆయా పాఠశాల నుండి విద్యార్థుల ఉపాధ్యాయులు వీరేంద్ర మంజూరు వహీద్ జనార్ధన చారి సుదర్శన్ నాగు సాగర్ తదితరులు పాల్గొన్నారు..

## షీ టీమ్స్ పై అవగాహన



సూర్యాపేట టౌన్ %ూూ% పరిది.
సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెబుతాను న్యూస్

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ %ూూ×% సాలయ్య తాళ్లగడ్డలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహము (బి) లో షీ టీమ్స్ పైన, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.%ూూ×% సాలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, షీ టీమ్స్ పైన గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,లిఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ణూ% లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారుమహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు అదేవిధంగాటీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారుఅనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమం నందు హాస్టల్ వార్డెన్ పద్మ , షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు. ఉంది

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ కి ఘన సన్మానం



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం:

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయినీరాలుకి ఘన సన్మానం వృత్తి పట్ల అంకితబావం తో పని చేసిన ఉపాధ్యాయులకు సమాజంలో గొప్ప గౌరవం ఉంటుందని పెనపహాడ్ మండల విద్యాధికారి నకిరేకంటి రవి పేర్కొన్నారు.మండలం లోని మండల ప్రాథమిక పాఠశాల ఎల్లప్పకుంట తండ ఉపాధ్యాయురాలు శ్రీమతి పాపని వాణి ఇటీవల బదిలీ పై దూపహడ్ కు వెళ్ళిన సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని వాణి అంకితభావం తో చక్కటి విద్యాబోధన చేసి,విద్యార్థుల అభివృద్ధి కి తోడ్పడ్డారని, వారి సేవలను కొనియాడారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యాల వినోద్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమం లో ఎంఎన్ఓ దారావత్ వస్రామ్ నాయక్ , పి ఆర్ టి యు మండల ప్రధానకార్యదర్శి నల్ల శ్రీనివాసులు, యు పి ఎస్ చెట్లముకుందాపురం ప్రధానోపాధ్యాయులు గోపతి రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు సంద సైదిరెడ్డి , జాకబ్ రాజ్ కుమార్ , ఉపాధ్యాయినీలు, మేడారపు శైలజ, ముత్తినేని స్నేహలత, మహేశ్వరీ, స్ఎంసి మాజీ చైర్మన్ బాదావత్ రమేష్, అంగన్వాడీ ఆయా గుగులోత్ బుజ్జి,శంకర్, నీలమ్మ, స్వాతి,ఇనూష,తదితరులు పాల్గొన్నారు....

## సెల్ఫీ దిగుతుండగా కాలుజారి కాలువలో.. శ్రమించి కాపాడిన స్థానికులు.



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 30 నిజం చెపుతాం:

ఓ మహిళ సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడింది ఓ మహిళ. వెంటనే స్థానికులు స్పందించి ఆ మహిళను శ్రమించి ప్రాణాలతో కాపాడారు. ఈ ఘటన నల్గొండ జిల్లా వేములపల్లి మండలం కేంద్రంలోని ఎడమ కాలువ వద్ద చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న ఓ ఫ్యామిలీ సరదగా చుద్దామని.. నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్దకు వెళ్లారు. అయితే అక్కడ తన భర్త, తమ్ముడు, కూతురు తో కలిసి సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు మహిళ కాలు జారి కాలువలో పడింది. వెంటనే గమనించిన స్థానికులు తాళ్ల సాయంతో ఆ మహిళను కాపాడారు. ఆమెను కాపాడేందుకు దాదాపుగా 40 నిమిషాల పాటు కష్టపడ్డారు.మహిళను ప్రాణాలతో బయట పడటంతో కుటుంబ సభ్యులు,స్థానికులు ఊపిరి పిల్చుకున్నారు. కాగా సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చాలా మంది తమ ప్రాణాలను పోగోట్టుకున్న సంగతి తెలిసిందే.

## ఘనంగా జేఎన్టీయూ విశ్వవిద్యాలయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 30 :

అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం 10:45 గంటలకు విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇన్చార్జ్ విసి సుదర్శన్ రావు తెలిపారు. దీనికి సంబంధించి యూనివర్సిటీలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెళ్యూరులో వికసించిన బ్రహ్మకమలం



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)ఆగష్టు 30..నిజం చెపుతాం న్యూస్.

బిక్కవోలు మండలం మెళ్యూరు గ్రామంలో కొక్కిరిమెట్ల వీరలక్ష్మి ఇంటి ఆవరణలో బ్రహ్మకమలం పువ్వు పూసింది.దీనితో స్థానికులు ఆసక్తిగా ఈ పువ్వును తిలకించారు. హిమాలయ పర్వత ప్రాంతంలో పూసే ఈ అరుదైన పువ్వులు ఇటీవల కాలంలో గోదావరి పరివాహిక ప్రాంతాల్లో కూడా కనిపిస్తున్నాయి.శివుడుకి అత్యంత ప్రీతికరమైన పుష్పాలుగా వీటిని పరిగణిస్తారు.

# మెగా సప్లమెంటరీ పరీక్షలు దరఖాస్తుకు గడువు పొడిగింపు




నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 30 :

అనంతపురం శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పరిధిలో నిర్వహించనున్న మెగా సప్లమెంటరీ పరీక్షకు సంబంధించిన దరఖాస్తు గడువు పెంచినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవి రమణ తెలిపారు. సెప్టెంబర్ 18 వ తేదీ వరకు గడువు పొడిగించామని అన్నారు. విద్యార్థుల సౌలాభ్యం దృశ్య ఈ నిర్ణయం తీసుకున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉప్పు సత్యాగ్రహి మృతి



నిజం చెబుదాం అనంతపురం ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 30

ఉరవకొండ కు చెందిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న శతాధిక వృద్ధురాలు సావిత్రమ్మ(101) గురువారం అర్ధరాత్రి ఆమె స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమె భగవద్గీత శ్లోకాలు, వాటి తాత్పర్యాలు సులవుగా నోటితో చొప్పగల సమర్తురాలు. జాతిపిత మహాత్మా గాంధీ నిర్వహించిన ఉప్పు సత్యాగ్రహని విజయవంతం చేయడంలో కృషి చేశారు.

## నేత్రదానం చేయండి-అంధులకు వెలుగునివ్వండి



నేత్రదాన అవగాహన సదస్సులు, ర్యాలీలుతో చైతన్యం..... నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి

పార్వతీపురం ఆగష్టు 30 (నిజం చెపుతాం ప్రతినిధి) :

"సర్వేంద్రియానం నయనం ప్రధానం" ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి. కంటి వెలుగు లేకపోవడం అనేది ఒక శాపం. జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ అవగాహన సదస్సులు మరియు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలలో నేత్ర దానం పై అవగాహన మరియు ప్రాముఖ్యత కల్పిస్తూ ప్రజలందరూ మరణానంతర నేత్ర దానం చేయుటకు ముందుకు వచ్చి ఇద్దరు అంధులకు చూపును ఇచ్చే విధంగా ముందుకు రావాలని జిల్లా అందత్వ నివారణ అధికారి డా సుకుమార్ బాబు పిలుపునిచ్చారు. ఎక్కువ మంది చిన్నారులు గాయాలు బారిన పడటం, కంటిలో రసాయనాలు లేదా ఇతర దుమ్ము, ధూళి పడడం వలన, వ్యవసాయం చేసే వారిలో వరి రేకు, చెరుకు రేకు కంటికి తగిలినప్పుడు సకాలంలో సరైన చికిత్స పొందకపోవడం వలన, నిర్లక్ష్యం చేయడం వల్ల శాశ్వతంగా అంధత్వం పొందుతున్నారు. నేత్రదానానికి వయసు, కులము, మతము, లింగ బేధము లేకుండా అందరూ కూడా నేత్రదానము చేయవచ్చు. రక్తపోటు,చక్కెర వ్యాధి కలవారు, ఆస్తమా కలవారు కూడా నేత్ర దానం చేయవచ్చు అని తెలిపారు. జిల్లాలో నేత్ర వైద్య అధికారులు మరియు నేత్ర సహాయకులు ద్వారా నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిబిరాలు మరియు పాఠశాలల్లో నిర్వహిస్తున్న కంటి వైద్య పరీక్షల్లో నేత్రదానంపై అవగాహన సదస్సులు, అవగాహన ర్యాలీలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లుతెలిపారు."39వ నేత్రదాన పక్షోత్సవాలు– ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు" జరగనున్నట్లు తెలిపారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి మాట్లాడుతూ నేత్ర దానం చేయాలంటే ఎక్కడ సంప్రదించాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవు శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)30– ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం లోని కసుకర్రు రోడ్డులో గల విజయదుర్గ బార్ అండ్ రెస్టారెంట్లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్లో పరిశుభ్రత, త్రాగునీరు తదితర వసతులను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వ్యర్థాలను అందించాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూడాలని హెచ్చరించారు. సచివాలయ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెప్మాలో ముగ్గురు ఉద్యోగులు సస్పెన్షన్.. ఒకరు తొలగింపు..

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)30– ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు మున్సిపాలిటీ మెప్మాలో అక్రమాలకు పాల్పడిన ముగ్గురు సిబ్బందిని జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడంతో పాటు ఒకరిని శాశ్వతంగా విధుల నుంచి తొలగించారు. నిడుబ్రోలుకు చెందిన మహిళ పొదుపు సంఘాల ఫిర్యాదు మేరకు స్థానిక మెప్మా కార్యాలయంలో జిల్లా అధికారులు విచారించి అక్రమాలు జరిగాయని నివేదించిన నేపథ్యంలో మెప్మా సీఎం ఎం మేరీ జ్యోత్స్న, సీఓలు ఉషారాణి, జ్యోతి లను సస్పెండ్ చేయడంతో పాటు ఆర్పి సంధ్యను విధుల నుంచి తొలగించినట్లు ఎండి భార్గవ తేజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీ రామ అభయాంజనేయ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలు పంపిణీ.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)30– ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం కసుకర్రు గ్రామ%శీ% లో శ్రీరామ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి పలువురు ప్రముఖులకు కసుకరు గ్రామ కమిటీ సభ్యులు ఆహ్వానం పత్రికలు అందించారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కాపు నాయకుడు దాసరి రాము లకు గురువారం జనసేన పార్టీ పొన్నూరు మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు పట్టణ అధ్యక్షుడు షేక్ కరిముల్లా యలవర్తి నాగ భరత్ కుమార్,గోపాలం అశోక్ కుమార్, సికినం వీరయ్య, లు కలిసి ఆహ్వాన పత్రికలను అందించారు..

# అర్బన్ సీఐ రవి కిరణ్ ను కలిసిన రాధా రంగా మిత్రమండలి..



నిజం న్యూస్ )పొన్నూరు ప్రతినిధి)30– ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు అర్బన్ సిఐ రవి కిరణ్ ని శుక్రవారం గుంటూరు జిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు యన్నం నాయుడు, జనసేన పార్టీ నాయకులు, పట్టణ జనసేన పార్టీ కార్యదర్శి తోట నాగరాజు, మిరియాల చంద్రకాంత్, పోకల చిన్న, పెద్దబాబు, హనుమంతు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఘనంగా శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రతిష్ట, కుంభాభిషేక కార్యక్రమాలు



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)30– ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు మండల పరిధిలోని కసుకూరు గ్రామంలో హనుమత్ సీతా లక్ష్మణ గణపతి సుబ్రహ్మణ్య సహిత శ్రీరామచంద్రమూర్తి మరియు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవము శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగును. దీనికి సంబంధించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భాగంగా గణేష పూజ ,పుణ్యాహము, గవ్యాధి ప్రోక్షణము దీక్ష రుత్వి కరణము, గోపూజ, యంత్ర బింబ సంస్కార తీర్థ ప్రసాద వినియోగము ,అఖండ స్థాపన, ముత్యం గ్రహణ అంకురారోపణము ,అగ్ని ప్రతిష్ట, ఉత్త హోమములు, జలాధివాసము, గోపూజ, నిత్య విధి ,మహా శాంతి ,విశేష ద్రవ్య స్నాపము, ధాన్యాధివాసము, అది వాసాంగ హోమము ,తీర్థ ప్రసాద వినియోగము ,నిత్య విధి, శాలార్చన మండపారాధనము, స్థిరాహుతి, స్మర్నాహుతి పూర్వక కళ హోమములు గురు శుక్రవారములలో నిర్వహించడం జరిగింది. సీతారామస్వామి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవము మహా కుంభాభిషేకము శనివారం నిర్వహించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమమునందు గోపూజ నిత్య విధి గర్త న్యాసము, రత్నం న్యాసము, యంత్రబింబ ప్రతిష్ట అష్ట బంధనము కళాభ్యాసము దర్శన ద్రవ్యము పూర్ణాహుతి కుంభాభిషేకము మహాదాసి శాంతి కళ్యాణము కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వడ్లమూడి సంగమేశ్వర దీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పొన్నూరు రూరల్ ఎస్సైగా కిరణ్ బాబు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)30– ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా జీ. కిరణ్ బాబు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించాడు. గతంలో ఎస్ఐగా పనిచేసిన బండ్ల భార్గవ్ బదిలీ కావడంతో జీ .కిరణ్ బాబు పొన్నూరు రూరల్ ఎస్సైగా బదిలీపై వచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు. రూరల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు పరిరక్షిస్తానని తెలిపారు. ప్రజలు రూరల్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. స్టేషన్ సిబ్బంది ఎస్సై కిరణ్ బాబుని పుష్పగుచ్చాలతో ఆహ్వానించారు.

## వనమహోత్సవ కార్యక్రమం




ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి

ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు

నిజం న్యూస్ ఆగస్టు 30.(ఎర్రగొండపాలెం ప్రతినిధి )ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలో అట్టహాసంగా వనం – మనం కార్యక్రమం

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన "వనం – మనం" కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి మొక్కలను నాటిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

# పి వి టి జి గ్రామాలకు పీఎం జన్మన్ హౌసింగ్ సర్వే వేగవతం చేయాలి



నిజం న్యూస్ గూడెం కొత్తవిది మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (ఆగస్టు 30)

పి వి టి జి గ్రామాలకు పీఎం జన్మన్ హౌసింగ్ సర్వే వేగవతం చేయాలి సున్నంగా పరిశీలించి అధికారులు నివేదిక పంపించి ఆ సమస్యలను పరిష్కారం చేయాలని అలాగే ప్రతి పంచాయతీకి పీఎం జన్మన్ సదస్సు ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి హౌసింగ్ సర్వే కూడా వేగవంతం చేసి పి వి టి జి ప్రతి కుటుంబానికి లబ్ధి కూరే లాగా చూడాలన్నారు అలాగే ఏయే గ్రామాలు అభివృద్ధికి వెనుకబడి ఉన్నాయో ఆ గ్రామానికి అధికారులు సదస్సు ఏర్పాటు చేసి ఆ గ్రామ సమస్యలను గుర్తించి చర్చించి ఆ పంచాయతీలో ఉన్నటువంటి పీ వి టి జి గ్రామాల నుండి గ్రామ పెద్దలు ప్రజలను భాగస్వాములు చేసి వాళ్లను సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక సర్వే ద్వారా పంపించి డెవలప్ చేయాలని ఏపీ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సభ్యులు కొర్ర బాలయ్య కోరారు

# సంపర హైస్కూల్ లో వినూత్నంగా జాతీయ క్రీడా దినోత్సవం




కాకినాడ జిల్లా (పెదపూడి)ఆగష్టు 30,నిజం చెపుతాం న్యూస్..

పెదపూడి మండలం సంపర జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వినూత్నంగా జరిగింది. సభా నిర్వహణ కబడ్డీ ప్లేయర్ చిన్నారి నిర్వహించగా ప్రధానోపాధ్యాయులు ఆర్ త్రిమూర్తులు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ వేదిక మీదకి పిలిచి వారికి క్రీడా సామాగ్రి ఇచ్చి వేదిక మీదకి స్వాగతం చెప్పారు. అనంతరం జరిగిన సభలో క్రీడలకు ఇవ్వవలసిన ప్రాముఖ్యత ను వివరిస్తూ ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. ఇదే వేదికపై రాష్ట్ర తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఆనీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లో జరిగిన క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రధానం జరిగినది.

## తాళ్లపాలెంలో అధ్వానంగా పారిశుద్ధ్యం..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)30– ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గ్రామంలోని సైడ్ కాలువల్లో మురుగునీరు నిలిచిపోయి చెత్త వ్యర్థాలతో నిండిపోయింది. పారిశుధ్యం లోపం వలన గ్రామంలో దోమలు ఉధృతమై ప్రజలు పలు రోగాల బారిన పడాల్సి వస్తుంది. మరోపక్క చెత్త వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా గ్రామంలో దర్శనమిస్తున్నాయి. గ్రామాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలే సీజనల్ వ్యాధులు ప్రబలి రోజుల్లో పారిశుద్ధ్యం లోపించటం వలన ప్రాణాంతకర వ్యాధులు వస్తాయని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో సున్నం బ్లీచింగ్ చల్లిన దాకాలు లేవని ఆరోపించారు. గ్రామాధికారులు పారిశుధ్యన్ని పట్టించుకోవడంలేదని గ్రామ%శీ% లో మరికొన్ని సైడ్ కాలువలు లేక మురుగునీరు ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోయి ఉంటుందని తెలిపారు. ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మేఘరెడ్డీ అభయహస్తం ఆర్థిక సాయం



నిజం ఆగస్టు 30 పెబ్బేరు:- మున్సిపాలిటీలోని అంబేడ్కర్ నగర్ కాలనీకి చెందిన గంధం,బాలస్వామి తేది. 29-08-2024 గురువారం వంగ్ణించాడు, గంధం,రాజశేఖర్, కోటిడి,వినయ్ ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక ఎం ఎల్ ఎ మేఘరెడ్డి వారి కుటుంబానికి మెఘారెడ్డి అభయస్థం, 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు,ఇట్టి కార్యక్రమంలో, అడ్డకుల,గోవిందు, గంధం,పాండు. గాంధీ, బారన్న,పెంటయ్య మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు

# తర్నికల్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఒక లక్ష యాబై వేలతో స్పోర్ట్స్,సైన్స్ మెటీరియల్ అందజేత



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 30 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి మండలం పరిధిలోని తర్నికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి 1,50,000 పాఠశాలలో స్పోర్ట్స్, సైన్స్ విభాగాలకు సంబంధించిన మెటీరియల్ శుక్రవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మేందర్ రావు,ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేశానని పాఠశాల అభివృద్ధిలో తన వంతు సాయం చేస్తానని, చేస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మేందర్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, హరిత,బాలరాజు, ప్రదీప్, బాలరాజు, జీ.శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాల సాయిలు, కొండ్ల జంగయ్య, ప్రశాంత్, జహంగీర్, తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూసుఫ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి-మేడ్చల్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30( తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలను చిల్కానగర్ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేసి పిట్టల నరేష్ ముదిరాజ్ కి కేక్ కట్ చేసి శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పల్లె నర్సింగ్ రావ్ జల్లి మోహన్ ఈరెల్లి రవీందర్ రెడ్డి కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఏదుళ్ల కొండల్ రెడ్డి గుడి మధుసూదన్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్ మాస శేఖర్ పల్లె రాజ్ కుమార్,కొక్కొండ జగన్,వేముల పరమేష్ పాపిరెడ్డి ఉమేష్ సింగ్ కొండా బాలేందర్ కల్వల సంతోష్ ముదిరాజ్ గంధమల్ల బాలరాజు, పాలమాకుల సురేష్ సీతరాజు యాదవ్ జిల్లాల ప్రవీణ్ చింటూ బొబ్బాల నవీన్ రెడ్డి పత్తిపాక శంకర్ చారీ తదితరులు పాల్గొన్నారు..

# నాటేవల్లి మండల ప్రాథమిక ఉన్నంత పాఠశాలను సందర్శించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురాభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్ట్ 30 కొత్తకోట మండలంలోని నాటేపల్లి మండల ప్రాథమిక ఉన్నంత పాఠశాలను అనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. పాత పాఠశాల భవనం శీతల అవస్థలో ఉండటాన్ని గమనించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి రేపటి లోగా ఇవ్వాలని పంచాయతీరాజ్ డి.ఈ. ని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేసిన పనులను పరిశీలించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా వైశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి. డాక్టర్ ప్రవళిక. కొత్తకోట ప్రత్యేక అధికారి స్వరన్ సింగ్. వనపర్తి జిల్లా మీడియా పౌరస్ట్ సమాచారా అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి శ్రీకాంత్ మదనాపూర్ ప్రత్యేక అధికారి మల్లికార్జున్. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సూర్య కుమార్. తాసిల్దార్లు జి. బాల్ రెడ్డి. అబ్రహం లిక్కన్. ఎంపీడీవోలు. ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు....

# యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ వర్క్ షాప్ విజయవంతం







**- ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, డా.ఎస్. శ్రీనివాస్ మూర్తి డైరెక్టర్ (ఐ. పి. ఈ).**
**- వర్క్ షాప్ లో రీసెర్చ్ స్కాలర్స్, జర్నలిజం విద్యార్థులు.**
**- ఇన్నోవేషన్ ఇన్ రీసెర్చ్ మెథడాలజీ ఇన్ సోషల్ సైన్స్ పై నేషనల్ వర్క్ షాప్ - ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవికుమార్ జస్టి.**

సికింద్రాబాద్ ప్రతినిధి సిద్ధిక్ ఆగస్ట్ 30 (నిజం చెపుతాం ):- సికింద్రాబాద్ ప్యారడైజ్ పరిధిలోని యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్, ,ఉస్మానియా యూనివర్సిటీ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో నేషనల్ వర్క్ షాప్ ఇన్నోవేషన్ ఇన్ రీసెర్చ్ మెథడాలజీ ఇన్ సోషల్ సైన్స్ వర్క్ షాప్ (సెమినార్ ) ను 28, 29 ఆగస్ట్ రెండు రోజులు నిర్వహించారు. ఈ సెమినార్ కి స్పాన్సర్ గా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయార్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. లింబాద్రి ప్రోత్సహించారు. ఈ వర్క్ షాప్ లో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, డాక్టర్ ఎస్ శ్రీనివాస మూర్తి డైరెక్టర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైస్ ( ఐ. పి.ఈ ) హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవి కుమార్ జస్టి మాట్లాడుతూ వర్క్ షాప్ హాజరైన విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, ఫ్యాక్వాలిటీస్ అందరూ ఈ రెండు రోజుల వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్క్ షాప్ ను విజయవంతం చేసిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఫ్యాక్వాలిటీ స్టూడెంట్ ఆర్గనైజర్లకు అభినందనలు తెలియజేశారు. పార్టిసిపెంట్ వర్క్ షాప్ నుండి నేర్చుకున్న ప్రతి కోర్స్ కంటెంట్ వారికి ఏదో ఒక రూపంగా ఉపయోగపడుతుందని పార్టిసి పెయింట్స్ ఉత్సాహంగా రెండు రోజుల పాటు ఓపికగా తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వర్క్ షాప్ లో అనుభవంతులైన రిసోర్స్ పర్సన్స్ వారి కోర్స్ కంటెంట్.మొదటి రోజు సెషన్ లో డాక్టర్. అలోక్ ( యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) డిపార్ట్మెంట్ ఆఫ్ ఆంధ్రపాలజీ, ప్రొఫెసర్.ప్రశాంత ఆత్మ ( ఉస్మానియా యూనివర్సిటీ) రీసెర్చ్ డిజైన్ అండ్ మెథడాలజీ, ప్రొఫెసర్. రవీంద్రనాథ్ కే మూర్తి ( ఉస్మానియా యూనివర్సిటీ) టెస్టింగ్ ఆఫ్ హైపోతిసిస్ త్రో ఎస్.పి.ఎస్.ఎస్. రెండవ రోజు సెషన్ లో ప్రొఫెసర్ వై రామకృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ప్రైజెస్ (ఐ. పి.ఈ ) స్టార్ట్ రీసెర్చ్ విత్ ఏ.ఐ టెక్నాలజీ, ప్రొఫెసర్ బి అమరేందర్ రెడ్డి ( ఉస్మానియా యూనివర్సిటీ) రీసెర్చ్ ఇన్ పబ్లిక్ పాలసీ త్రో ఏ.ఐ, ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ (యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ) రీఛార్జ్ రిపోర్ట్ రైటింగ్...

**వర్క్ షాప్ లో ముఖ్య పాత్ర పోషించిన యూ.పి.జి.సి.ఎస్ స్టాఫ్ - విద్యార్థులు.**

ప్రిన్సిపల్ ప్రొఫెసర్. రవికుమార్ జస్టి డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, డాక్టర్. పి.సత్య సాయి లక్ష్మి హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,డాక్టర్ మృదుల లక్కరాజు వైస్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, చీఫ్ అడ్వైజర్ గా ప్రొఫెసర్ బి. అమరేందర్ రెడ్డి ఫార్మర్ హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఉస్మానియా యూనివర్సిటీ, అరుణా జ్యోతి హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ యార్ట్స్ అండ్ సోషల్ సైన్స్, కి - నోట్ స్పీకర్ గా ప్రొఫెసర్. సి.గణేష్ ఫార్మర్ ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, డాక్టర్. పుష్పలత ఫ్యాక్వాలిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యూ.పీ.జీ.సీ.ఎస్.సెషన్ కో-ఆర్డినేటర్స్ :- డాక్టర్. బాల పద్మ, కృష్ణా ప్రసాద్, డాక్టర్. బి.వినయ్ కుమార్,డాక్టర్. విష్ణు, జె.శివ కుమార్, డాక్టర్. బి.వనిత. స్టూడెంట్ కో - ఆర్డినేటర్స్ :- శ్రేయ, వైష్ణవి, ఉదయ్ కిరణ్, శ్రావ్య, అమూల్య, బి. రఘు, శివాజీ నాయక్, ఆకాష్. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్, యూ.పీ.జి.సి.ఎస్ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, ఎం.ఏ జర్నలిజం విద్యార్థులు, ఇతర కళాశాల ఫ్యాక్వాలిటీ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహొత్సవం





**- ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్,**
**- చిలుక నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ జి ఆర్ ఐ గేట్ 2 వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30,( నిజం న్యూస్ )శుక్రవారం జరిగిన ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్పీకర్ గడ్డం ప్రసాద్ ను శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి ని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ని దేవాలయ ప్రధాన అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం తో తాళ మేళాలతో స్వాగతం పలికారు,అనంతరం స్పీకర్ ఆలయ ముఖ ద్వారము దగ్గర గుమ్మడికాయ కొట్టి ఆలయ ప్రవేశం చేశారు అనంతరం స్పీకర్ ప్రత్యేక పూజలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహొత్సవంలో పాల్గొని అనంతరం ఆలయ పండితులు స్పీకర్ గడ్డం ప్రసాద్కు ఆశీర్వచనం చేయడం జరిగింది,కార్యక్రమంలో ఎండోమెంట్ రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, డోనర్ సంతోష్ నంద, ఈవో భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆలయ ట్రస్టీలు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు, ఎద్దుల కొండల రెడ్డి కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ , ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి ,దేవాలయ ధర్మకర్తలు పాల్గొన్నారు,

# ప్రజా సౌలభ్యం కోసం ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి




**- వనపర్తి పాత బస్టాండ్ ను వెంటనే ప్రారంభించాలి**
**- సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ**

వనపర్తి బ్యూరో 30 ఆగస్టు (నిజం న్యూస్ ) : సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని, వనపర్తి పాత బస్టాండు ప్రారంభించాలని పాత వ్యవసాయ మార్కెట్ దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం వనపర్తి ఆర్టీసీ డిపో పర్యవేక్షకులు కృష్ణయ్యకు సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి ,పట్టణ నాయకులు పరమేశ్వర చారి, రమేష్, జి మదన్ ,నందిమల్ల రాములు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు . రాస్తారోకో సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ మహాలక్ష్మి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని సిపిఎం హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు .గతంలో వివిధ వాహనాల్లో వెళ్లే ప్రజలు మహిళలు ఉచిత బస్సు సౌకర్యం వల్ల బస్సుల్లో ప్రయాణాలు పెరిగాయి అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో నూరు శాతం పైగా ఆక్యుఫెన్సీ రేషియో పెరిగిందని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్రయాణికుల సంఖ్య రోజుకు 30 లక్షల నుండి 60 లక్షల వరకు పెరిగిందని ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. అయినా ఆర్టీసీ బస్సుల సంఖ్య పెరగ లేదు .ఆర్టీసీ నూతన బస్సులు 100 పెరిగిన డీలక్స్, మెట్రో బస్సులను పెంచారు. దీనితో ఉచిత బస్ ప్రయాణం ఈ మెట్రో బస్సుల్లో డీలక్స్ బస్సుల్లో ఉండదు. కాబట్టి ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాదు నుండి వనపర్తి వరకు చాలామంది నిలబడి రావాల్సి వస్తుంది .వృద్ధులు, పిల్లలు, వ్యాధిగ్రస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సీట్ల కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. ఉదయము, సాయంత్రము విద్యాసంస్థలు , ఆఫీసులు ప్రారంభం సమయాల్లో వెళ్లే ప్రయాణికులు కిక్కిరిసి బస్సుల్లో ఎక్కుతున్నారు. చాలా బాధలు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే బస్సుల సంఖ్య పెంచాలి. కొత్త బస్సులు కొని కొత్త రూట్ లకు గ్రామీణ ప్రాంతాలకు సైతం బస్సులు వేయాలని డిమాండ్ చేస్తున్నాం. వనపర్తి పాత బస్టాండు లీజుకి ఇచ్చి ప్రయాణికులకు చాలా అసౌకర్యంగా ఉన్నది. కాబట్టి ఆ లీజు రద్దు చేసి వెంటనే పాత బస్టాండ్ ను పునరుద్ధరించాలి. ప్రయాణికులు నిలబడడానికి కూడా స్థలం లేకుండా వనపర్తి పట్టణంలో పాత బస్టాండ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి వెంటనే పాత బస్టాండ్ పునరుద్ధరించి ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.లక్ష్మి , సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పరమేశ్వర చారి, గంధం మదన్, రమేష్, జి. గట్టయ్య, నందిమల్ల రాములు, మద్దిలేటి ,బిసన్న, ఎం.మన్నెం,డి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ సమ్మరీ రివిజన్ సర్వే త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో 31 ఆగస్టు (నిజం న్యూస్) : స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ ద్వారా వనపర్తి జిల్లాలోని జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పెషల్ సమ్మరీ రివిజన్, దోమల నివారణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటింటి సర్వేలో వనపర్తి జిల్లా చాలా వెనుకబడి ఉందని సర్వే వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటి సర్వే ద్వారా 2008 కంటే ముందు పుట్టిన వారి జాబితా 2011 జనాభా లెక్కర ప్రకారం అప్పుడు 4-6 సంవత్సరాల వయస్సు ఉన్న యువత నుండి ఫారం (6) తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఎంతమంది ఉంటారో నివేదికను అందరూ తహశీల్దార్లకు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా పంచాయతీ సెక్రటరీల వద్ద డెత్ రిజిస్టర్ ఉంటుందనీ, దాని ఆధారంగా ఫారం 7 తీసుకొని నోటీస్ జారీ చేసి జాబితా నుండి మరణించిన వారిపేర్లను జాబితా నుండి తొలగించాలని ఆదేశించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వద్ద పెన్షన్ పొందుతున్న దివ్యాంగుల జాబితా ఇవ్వడం జరుగుతుందని అట్టి జాబితా ఆధారముగా దివ్యాంగుల నుండి ఫారం (8) తీసుకొని అందరినీ పి.డబ్లూ.డి.జాబితాలో చేర్పించాలని సూచించారు. సర్వే లో ఈ మూడు అంశాలపైన దృష్టి పెట్టాలని రెండు రోజుల్లో సర్వే 30 శాతం పూర్తి కావాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పులు ఉంటే ప్రతిపాదనలు సిద్ధం ఇవ్వాలని ఆదేశించారు. సెప్టెంబర్ 2 వరకు మెర్జింగ్ ప్రక్రియ పూర్తి కావాలని, సెప్టెంబర్ 6వ తేదీన గ్రామ పంచాయతీ వారీగా ముసాయిదా ఎలక్టరల్ రోల్ ప్రింటింగ్ చేసి పోలింగ్ స్టేషన్లో పెట్టాల్సి ఉంటుందన్నారు. డెంగ్యూ నివారణ పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు దోమల నివారణ పై అవగాహన కల్పించాలని అందుకు ఇంటింటికీ పాంప్లెట్స్ పంచడం, చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా టామ్ టామ్ చేయించడం ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో జరగాలని ఆదేశించారు.పాజిటివ్ కేసు జాబితా ప్రతిరోజూ సాయంత్రం గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ల వారీగా చిరునామతో సహా ఇవ్వడం జరుగుతుందనీ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలను ప్రతిరోజూ శుభ్రం చేయించడం, ఫాగింగ్ చేయించడం వంటివి జరగాలని ఆదేశించారు. కొత్త కేసులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓపెన్ ప్లాట్స్ లలో పిచ్చి మొక్కలు, నీటి నిల్వ ఉంటే యజమానికి నోటీస్ జారీ చేయాలని అప్పటికి శుభ్రం చేయించుకుంటే జి.పి. ద్వారా శుభ్రం చేయించి ప్రభుత్వ భూమి అని ప్లాటు పై బోర్డు పెట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీవో పద్మావతి, డిపిఒ రమణమూర్తి, జడ్పి సిఇఓ యాదగిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రామచంద్రస్వామి ఆలయంలో విశేష పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30,( నిజం న్యూస్) ఉప్పల్ మెయిన్ రోడ్ లో గల శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా ఆలయంలో శ్రీరామ జన్మ నక్షత్రం సందర్భంగా ఆలయంలో అష్టోత్తర శత కళాభిషేకం, శ్రీ సీతారాముల కళ్యాణం మహా మంగళ హారతి అంతరము అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ఉప్పల్ పుర ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

## ఖని:చౌరస్తాలో..సభ ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 30, నిజం న్యూస్.గోదావరిఖని పట్టణంలోశనివారం రోజున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రామగుండంలో పర్యటించనున్నారు,ఏర్పాటల్లో భాగంగా ప్రధాన చౌరస్తాలో సభా ప్రాంగణానికి ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రామగుండంలో హెలికాప్టర్లో ఉదయం 10.30 గంట లకు 800 మెగావాట్ల తెలంగాణ జెన్కో ప్లాంటును, 11.05కు మేడిపల్లి మినీ ఓసీపీ, ఆర్జీ-1ను సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12.05 గంటలకు గోదావరిఖని సెక్టార్-2 నైపుణ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజలతో సమావేశం కానున్నారు.1.30కి ఇల్లందు అతిథి గృహంలో భోజనం చేసి,2.30 గంటలకు చెన్నూరు కు వెళ్లనున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కనీస వేతనాల సలహా మండలి జనక్ ప్రసాద్ ,ఆర్ జీ-1 జీఎం లలిత్ కుమార్, రామగుండం నగర మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్ మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండల కేంద్రంలో ఆకస్మిక పర్యటన చేసిన జిల్లా కలెక్టర్

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





గూడూరు ప్రతినిధి ఆగస్టు 30 (నిజం చెబుతాం )గూడూరు మండలం లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు బాలికలు, బాలుర వసతి గృహాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వారికి అందిస్తున్న ఆహారం వసతులు తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, వసతి గృహంలో స్టడీ రూమ్, డైనింగ్ హాల్, వంట గదిని, మరుగుదొడ్లు, లను తనిఖీ చేశారు.పిల్లలకు అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకుంటున్న చర్యలు ఫీవర్ సర్వే, షెడ్యూలు ప్రకారం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలోవిద్యాబోధనలుఅందించాలన్నారు అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు జ్వరాల నమోదు వివరాలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్పటల్ కు చికిత్స కోసం వచ్చిన వారితో వారి అందిస్తున్న సేవలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ప్రబలకుండా ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పక్కా ప్రణాళికతో వైద్య సిబ్బంది సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించడం, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలను చైతన్య పరచడం, కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి ప్రతినిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## వివిధ పాఠశా లను తనిఖీ చేసి విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్




**- గూడూరు మండల కేంద్రంలో ఆకస్మిక పర్యటన.**
**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, (నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు,ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు బాలికలు, బాలురు వసతి గృహాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ, వారికి అందిస్తున్న ఆహారం వసతులు తదితర సౌకర్యాల గురించిఅడిగితెలుసుకున్నారు, వసతి గృహంలో స్టడీ రూమ్, డైనింగ్ హాల్, వంట గదిని, మరుగుదొడ్లు, లను తనిఖీ చేశారు.పిల్లలకు అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకుంటున్న చర్యలు ఫీవర్ సర్వే, షెడ్యూలు ప్రకారం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైనవాతావరణంలో విద్యాబోధనలుఅందించాలన్నారు.అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు జ్వరాల నమోదు వివరాలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్పటల్ కు చికిత్స కోసం వచ్చిన వారితో వారి అందిస్తున్న సేవలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ప్రబలకుండా ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పక్కా ప్రణాళికతో వైద్య సిబ్బంది సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించడం, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలను చైతన్య పరచడం, కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి ప్రతినిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూ సైదయ్య, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ స్రవంతి, తహసిల్దార్ కోమల, ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ ,వార్డెన్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత క్రమంలో దేవాదుల ప్రాజెక్ట్..









**- మార్చి, 2025 నాటికి పూర్తి స్థాయిలో దేవాదుల ప్రాజెక్ట్..**
**- అదనంగా సేద్యంలోకి రానున్న 89 వేల 312 ఎకరాల కొత్త ఆయకట్టు.**

ఏటూరునాగారం(దేవాదుల)ఆగస్ట్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సస్యశ్యామలం కానున్న 7 జిల్లాలు (వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి)తక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టుకునీరుఅందించేందుకు ప్రణాళికలు,తుది దశకు చేరుకున్న ఫెస్-3 పనులు 2 వేల 947 ఎకరాల భూసేకరణకు గ్రీన్ సిగ్నల్, 20 పంప్ హౌజ్ లు పూర్తి 5 కొత్త చెరువుల నిర్మాణం తో సహా 9 చెరువుల్లో పునరుద్ధరణ.ముగింపు దశకు చేరుకున్న మరో 3 కొత్త చెరువుల నిర్మాణాలు దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ దగ్గరే ప్రాజెక్టు పై పూర్తి స్థాయిలో సమీక్ష మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సమీక్ష సమావేశం నిర్వహించారు. హాజరు కానున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రులు కొండా సురేఖ మరియు సీతక్కలు పాల్గొననున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎం.ఎల్.ఎ.లు, ఎం.ఎల్.సి. మరియు లోక్ సభ మరియు రాజ్యసభ సభ్యులు.దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో పెట్టింది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ పనులను వేగవంతం చేసింది.మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91 శాతం పనులు పూర్తి అయినాయి. మిగిలిన పనులు పూర్తి చేసి 2025 మార్చి నాటికి 89 వేల 312 ఎకారాల కొత్త ఆయాకట్టుకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నెల 30 న రాష్ట్ర నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టు పురోగతి పై దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద నీటి పారుదల శాఖాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నారుజిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో సహా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు కొండ సురేఖ, సీతక్క (అనసూయ) లతో పాటు రాజ్యసభ, లోక్ సభ, శాసన మండలి, శాసన సభ్యులు పాల్గొననున్నారు. 2004 - 2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో పేజ్-2, ఫేజ్-3 లుగా విస్తరించడంతో 17 వేల 500 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు 14 వేల 188 కోట్ల ఖర్చు తో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి.మొత్తం భూసేకరణ 33 వేల 224 ఎకరాలుగా నిర్ణయించగా ఇప్పటివరకు 30 వేల 268 ఎకరాలను సేకరించినారు. మరో 2 వేల 957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశలో 3 రిజర్వాయర్ లు, 4 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 24 వేల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరు అందించినారు. అదేవిదంగా రెండో దశలో 9 రిజర్వాయర్లు, 7 పంప్ హౌజ్ ల ద్వారా లక్షా 93 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించినారు.తుది దశకు చేరుకున్న మూడో దశ పూర్తి అయిన పక్షంలో 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు 10 పంప్ హౌజ్ ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటి మట్టం నుండి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తి పోయనున్నారు. మొత్తం 39.16 టీఎంసీ ల నీటిని ప్రతి సంవత్సరం 170 రోజులునీటినిఎత్తిపోయనున్నారు.

# ములుగు జిల్లా తుపాకుల గూడెం దేవాదుల ప్రాజెక్టును పలువురు మంత్రులతో కలిసి సుదర్శన

**- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31, (నిజం న్యూస్) ములుగు జిల్లాలోని తుపాకులగూడెం దేవాదుల ప్రాజెక్టును శుక్రవారం సందర్శించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వారితోపాటు మంత్రి, పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి , స్త్రీ , శిశు సంక్షేమం శ్రీమతి దానసరి సీతక్క , రెవెన్యూ హౌసింగ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , నీటిపారుదల క్యాడ్, ఆహారం , పౌర సరఫరాలు ,శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డిఎమ్మెల్యే మాట్లాడుతూ,అనేక సందర్భాలలోముఖ్యమంత్రకు ఇరిగేషన్ శాఖ మంత్రి, మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 29 కుంటలు చెరువులు ఉన్నాయని అవన్నీ అన్యాక్రాంతంఅవుతున్నాయని హైదరాబాదులో హైడ్రాను కొనసాగిస్తున్నారు. అదే తరహాలో నానియోజకవర్గమైన మహబూబాబాద్ లో మాడ్ర అనే ఒక కొత్త కార్యక్రమాన్ని చేపట్టి చెరువులో కుంటలను ఆక్రమించినటువంటి వారిపైన వేగమంత చర్యలు తీసుకొని ఆ యొక్క భవనాలను నీలమట్టం చేసి తిరిగి ఆ యొక్క చెరువులను కుంటలను పునరావృతం చేయాలన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గంలో మాకు ఉన్నటువంటి ఎస్ఆర్ఎస్ కెనాల్ సెట్రిల్ మోవెల్,అలాగే మున్నేరు వాగు సంబంధించిన అక్కడక్కడ చెక్ డ్యాములు కట్టగలిగితే గ్రౌండ్ లెవెల్ నీరు పెరుగుతుందన్నారు ఏదైతే ఆ చెడ్డ డ్యామ్ లో కింద ఉన్నటువంటి రైతులు మోటర్లు వేసుకుని ఆ యొక్క వ్యవసాయం సాగు చేసుకునే వారికి ఉపయోగపడే విధంగా రైతులకు వెసులుబాటు ఉంటుందన్నారు . ఇరిగేషన్ శాఖ మంత్రుల ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్న మన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులను చిత్తశుద్ధితో ప్రతిపాదికనన పనులను ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు.గడిచిన పదేళ్లలో ఇరిగేషన్ శాఖను కెసిఆర్ కెసిఆర్ కుటుంబం వారి యొక్క లబ్ధి కోసం కమిషన్ల కక్కుర్తి కోసం సర్వనాశనం చేశారని మండిపడ్డారు.కెసిఆర్ ఇరిగేషన్ శాఖ కోసం 1లక్ష,81 వేల కోట్లను ఎవరికోసం ఖర్చు పెట్టారని ప్రశ్నించారు మన పిల్లల మీద పుట్టబోయే పిల్లల మీద వారి పిల్లల మీద సరిపెడ అప్పును వాళ్ళ కమిషన్ల కక్కుర్తి కోసం మన మీద అప్పులు చేసి పెట్టారని ధ్వజమెత్తారు ఈ రోజులు వారు కట్టినటువంటి కట్టిన ఏ ప్రాజెక్టును చూసుకున్న అది పూర్తిగా నీలమట్టం అయ్యే విధంగా ఉన్నాయనివ్యాఖ్యానించారు.వీరు కట్టిన ప్రాజెక్టులు ఏ పేదవాడికి నీరు అందయ్యడానికి కాదని వాళ్ళ యొక్క కమిషన్ల కక్కుర్తి కోసమేనన్నారు .కెసిఆర్ లాగా మా ముఖ్యమంత్రి వర్యులు ఫామ్ హౌస్ లో ఉండి పాలనను కొనసాగించడం లేదని ప్రజా పాలనను ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క కష్టసుఖాలను తెలుసుకొని ప్రతి విషయంలో ప్రజల రైతుల సూచనలను తీసుకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నామన్నారు కేసీఆర్ లాగా బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రభుత్వం కాదని వ్యాఖ్యానించారు.

# ఏ సి ఎం ఓ వీరులాల్ నాయక్ పై పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

**- తాను తప్పు చేయకుంటే వివిధ ఉపాధ్యాయులతో, సంఘాలతో ఫోన్ చేపించి ప్రలోభాలకు లోంగాలని ఎందుకు బెదిరించాడు సమాధానం చెప్పాలి.**
**- ఏ సి ఎం ఓ వీరులాల్ నాయక్ పై పోలీస్ స్టేషన్లో మహిళా ఉద్యోగి భర్త తో పాటు ఫిర్యాదు చేసిన లంబాడి హక్కుల పోరాటసంఘంమహబూబాబాద్జిల్లాబాధ్యులు.**
**- ఆదివాసి బిడ్డకు అండగా నేను నిలబడినందుకు - చిచ్చులు పెడుతున్నారని ఆరోపణ చేయడం కరెక్ట్ కాదు.**
**- వివాదాలకు తెరలేపుతున్న వీరులాల్ నాయక్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.**
**- ఎల్ హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు - కార్మిక సంఘాలు డిమాండ్.**
**- గుగులోతు భీమా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, (నిజం న్యూస్) గిరిజన సంక్షేమ శాఖ ఏ సి ఎం ఓ వీరులాల్ నాయక్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ఎల్ హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు,మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం టౌన్ పోలీస్స్టేషన్లోపిర్యాదుచేశారు.ఫిర్యాదు చేసిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్మాట్లాడుతూ.గతంలో సైతం ఉద్యోగ డిప్యూటేషన్ డబ్బుల విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్న వీరులాల్ నాయక్ విషయం అందరికి తెలిసిందే, అయిన కూడా తన పద్ధతులు మార్చుకోకుండా మొన్న జరిగిన ఉద్యోగ ప్రమోషన్ లో సైతం ఎలాంటి టెట్,సీనియారిటీ అర్హతలు లేని టీచర్లకు అక్రమ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.కానీ ఒక ఆదివాసీ కోయ బిడ్డ టెట్ సీనియారిటీ తో పాటు అన్ని అర్హతలు ఉన్నా సైతం ఆమెకు ఇవ్వకుండా అన్యాయం చేశారు.ఈ విషయంపై కే.నవిత నాకు అన్యాయం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి సంబంధితఅధికారులకుపిర్యాదుచేసినపట్టించుకోకపోవడంతో,లంబాడి హక్కుల పోరాట సంఘంఈవిషయంపైస్పందించింది.ఆమెకు న్యాయం జరగాలని పత్రిక ప్రకటన ఇస్తే,వీరులాల్ నాయక్ ఎస్పీకి పిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేయడంలో తప్పులేదు కాని, ఇంటెలిజెన్స్ వర్గాల మిత్రులు సమగ్ర విచారణ జరిపించి ఎవరిది తప్పు ఐతే వారి పై కేసు నమోదు చేయాలి అని మేము డిమాండ్ చేస్తున్నాము.అందుకే శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈలాంటి తప్పడు రిపోర్ట్ ఇస్తూ గవర్నమెంట్ ను గిరిజన శాఖను అబ్బాసు పాలు చేస్తున్న ఏసీఎంవో వీరులల్ పై కేసు నమోదు చేయాలి అని, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కందిపాటి వెంకటేష్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మంగిలాల్ నాయక్,మాల్ మహానాడు నాయకులు కొప్పుల కిరణ్, మైనార్టీ నాయకులు షేక్ ఆంజద్, ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు స్వామి నాయక్, మండల కార్యదర్శి రామచంద్ర నాయక్, కొరవి మండల అధ్యక్షులు భూక్యా హెమ్ల నాయక్,వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కమీషనర్ కు వినతిపత్రం అందుచేత



తోరూర్ ఆగస్ట్ 30(నిజం న్యూస్) తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం రోడ్డు వైపు వెళ్ళే డ్రైనేజీ కాలువ సరియైన ప్లానింగ్ లేకుండా నిర్మించడం వల్ల ఆ ఏరియాలో ఉన్న గురుకుల పాఠశాల మరియు మేన్ రోడ్డు పైన ఉన్న ఇండ్ల నుండి వచ్చిన మురుగునీరు అంతా 2వ వార్డ్ కు చెందిన నాగేశ్వర కాలనీలో చేరి పెద్ద మురుగునీటి కుంటగా ఏర్పడి మురుగునీరు నిల్వ ఉండి అక్కడి ఇండ్ల లోకి మురుగునీరు చేరి, భూమి లోకి ఇంకి,బోర్లలో నీరు కలుషితమై తీవ్ర దుర్వాసన వస్తుంది అని, నీటి కాలుష్యము వలన పలు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని,నిన్నటి వర్షానికి మురుగునీరు అంతా రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది అని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు తొర్రూరు మున్సిపాలిటీ కమీషనర్ శాంతి కుమార్ వినతిపత్రం సమర్పించడం జరిగింది.వారు స్పందించి నాగేశ్వర కాలనీ సందర్శించి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు.అతి త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర కాలనీ వాసులు పల్లె కుమార్,చిట్టి అశోక్ రెడ్డి,నాగేళ్ళి భిక్షం,దోరపల్లి రాజేష్,ధర్మారపు వేణు,లునావత్ మంగిలాల్,నరేంధర్, వేణు చారి,నాగేళ్ళి వెంకటమ్మ ,గడ్డం రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబా దేవాలయ,ఆలయ శిఖరం వార్షికోత్సవం..

**- షిర్డీసాయిబాబాకు,పలు పూజా కార్యక్రమాలు.**



ఏటూరునాగారం, ఆగస్టు 30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండల కేంద్రంలోని,శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయ,ఆలయ శిఖరం వార్షికోత్సవం, శుక్రవారం దేవాలయం అర్చకులు, ఎల్లాప్రగడ బానుప్రకాష్ శర్మ, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ,కమిటీ ఆధ్వర్యంలో పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు బానుప్రకాష్ శర్మ.. తొలుత, ఆలయ శిఖరంపై,పాలాభిషేకం, జలాభిషేకం నిర్వహించి,పూల అభిషేకం, చేసి, మామిడి తోరణాలు కట్టి,దేవాలయం యొక్క బాబా,ప్రతిమను శిఖరం చుట్టూ, ప్రదక్షిణలు చేయించారు. అలాగే ఉదయం నుండి,ఆలయంలో షిర్డీసాయి బాబా కి,ఆలయం లోపల పలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకపూజాకార్యక్రమాలు,అర్చనలు నిర్వహించి,హారతి కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి సతీశ్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి.రమేష్, రెబ్బల లక్ష్మణ్,అటిక సతీశ్, ఆలయ పర్యవేక్షకులుయాదగిరి,ముత్తయ్య,మాధవ్ వనాగేశ్వరరావు, మహిళా భక్తులు మండలి భక్తులు, స్వాతి, లలిత, సుశీల,కమిటీసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక, అంబేద్కర్ భవన్ లకు మోక్షం ఎప్పుడో





**-మంగళపల్లి నాగరాజు**

కరూర్ ఆగస్టు 30(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ ప్రజలు గత ఇరవై సంవత్సరాలనుండి స్మశాన వాటిక కోసం ఎదురుచూస్తున్నారు. అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఎవరైనా చనిపోతే బురదమడుగులో, ముళ్లల్లో వెళ్లి దహనం చేయాల్సిన పరిస్థితి. గతంలో పది లక్షలతో పనులు చేసినా అసంపూర్తిగా నిర్మాణాలు జరిగాయి.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్మశాన వాటిక నిర్మాణం కొరకు యాభై లక్షలు,కూలిపోయే దశలో ఉన్న అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ స్థానంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజురు చేసారు. ఇట్టి పనులపై టెండర్ అయ్యి పనులు ప్రారంభించక పోవడంతో స్థానిక అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ప్రజావానిలో జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే, కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా ఇప్పటివరకు ఎవ్వరు కూడా పనులు చేపట్టకపోవడంతో అంబేద్కర్ నగర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధిని పట్టించుకోకుండా కాలయాపన చేయడం మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి నిధులు మంజూరై, టెండరైన అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక, అంబెడ్కర్ భవన్ నిర్మాణ పనులను త్వరితగతినా ప్రారంభి సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# మైనారిటి గురుకుల విద్యాలయాల్లో టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల, ఆగష్టు 30(నిజం చెపుతాం ) తెలంగాణ మైనారిటి గురుకుల పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులు, గెస్ట్ ఫ్యాకల్టీ తాత్కాలిక పద్ధతి లో భర్తి చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 31 నుంచి వచ్చే నెల 09వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ శాఖ,రాజన్న సిరిసిల్ల వారు ఒక ప్రకటనలో సూచించారు సూచించారు. జిల్లా నివాసులైన 18 నుండి 44 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులను తేది ఆగష్టు 31 నుండి సెప్టెంబర్ 9 వ తేదీ 2024 వరకు జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాలయం, రూం.నం. %ఖీ%26, మొదటి అంతస్తు, కలెక్టరేట్ రాజన్న సిరిసిల్లలో బయోడేటతో పాటు విద్యా అర్హతల నకలు కాపీలను ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సమర్పించగలరని తెలిపారు.ఇతర వివరాలకు 99497 71639 సంప్రదించాలని సూచించారు.

# 170 నుండి 300 రోజులు వాటర్ లిఫ్ట్ చేసే విధంగా జీవో జారీ చేయాలి

**- 300 రోజులు నీటిని లిఫ్ట్ చేయడంద్వారా60టిఎంసిలను సేకరించవచ్చు.**



ఏటూరునాగారం(దేవాదూల)ఆగస్ట్30 నిజం చెపుతాం ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలతో కలసి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సందర్శించారు. అనంతరం ప్రాజెక్టు ఇంటెక్వెల్, పంప్ హౌస్ ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులతో మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ,కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. అందులో భాగంగానే దేవాదుల ప్రాజెక్టు ను ప్రాధాన్యతగా గుర్తించి, త్వరితగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రులకు శాసన సభ్యులు కడియం శ్రీహరికృతజ్ఞతలుతెలియజేశారు. ప్రస్తుతం దేవాదుల ప్రాజెక్టు ద్వారా 170 రోజుల వరకు నీటిని లిఫ్ట్ చేసుకునే విధంగా ప్రభుత్వం అనుమతి ఉందని, దీని ద్వారా 38 టీఎంసీ ల వరకే నీటిని లిఫ్టు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ పూర్తయినందున దేవాదుల పంప్ హౌస్ వద్ద 365 రోజుల నీటి లబ్యత ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు 300 రోజులు లిఫ్ట్ చేసుకునే విధంగా ప్రభుత్వం నుండి జీవో ఇప్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. దీంతో దేవాదుల ఆయకట్టు కింద ఉన్నటువంటి పూర్తి ఆయకట్టు 5.57 లక్షల ఎకరాలకు కావలసిన 60 టీఎంసీ ల సాగు నీరు అందించవచ్చని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుకు ఇంకా 3వేల ఎకరాల భూ సేకరణ చేయవలసి ఉన్నందున సెక్రటరీ స్థాయి అధికారులతో రివ్యూ చేపట్టి త్వరితగతిన భూసేకరణ పనులు జరిగేలా చూడాలని కోరారు. ప్రస్తుతం ఫేజ్ 3 ద్వారా రామప్ప వరకు నీటిని లిఫ్ట్ చేస్తున్నామని తెలిపారు. రామప్ప నుండి ధర్మసాగర్ కు ధర్మసాగర్ నుండి పై రిజర్వాయర్లకు వాటర్ వెళ్లాలంటే టన్నెల్ ను ఉపయోగించాలని అన్నారు. అందుకు ధర్మసాగర్ వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ లో భాగంగా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ వరకు ఫేజ్-2లో 31 కిలోమీటర్ల మేర మెయిన్ కెనాల్ ద్వారా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ కింద 28,800 ఎకరాలు, చెన్నూర్ రిజర్వాయర్ కింద 25,200 ఎకరాలు, నవాబుపేట రిజర్వాయర్ కింద 53,400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉండగా గతంలో భారీ వరదల వల్ల మరియు లైనింగ్ లేకపోవడం వల్ల మెయిన్ కాలువలో పూడిక చేరినందున పూర్తిస్థాయి నీరు అందించలేకపోతున్నామని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, ఆలేరు నియోజకవర్గాల్లోని 1,07,400 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని వివరించారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి ఆర్ఎస్ ఘనపూర్ కు గండిరామారానికి లిఫ్ట్ చేస్తున్నారు. ధర్మసాగర్ సౌత్ కెనాల్ కింద ఉన్నటువంటి డిస్ట్రిబ్యూటరీస్, మెయిన్ కాలువల్లో ఉన్నటువంటి పూడిక మరియు జంగిల్ క్లియరెన్స్ పనుల కారణంగా స్టేషన్ ఘనపూర్ మరియు వర్ధన్నపేట నియోజకవర్గాలకు సరిగా నీరు అందడం లేదని, వెంటనే పనులకు మంజూరు ఇవ్వాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా 10 సంవత్సరాల క్రితం పూర్తయిన కెనాల్ కాల్వలు పలు చోట్ల పూర్తిగా పూడుకు పోయిందున పూడిక తీత పనుల పూర్తి చేస్తే పాత ఆయకట్టుకు నీరు అందుతుందని తెలిపారు. ఇట్టి పనులను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గతంలో తవ్వబడిన కాలువల అన్నింటిని మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.



ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపిన పలు అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 300 రోజుల వాటర్ లిఫ్ట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. దీంతోపాటు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2026 మార్చి వరకు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు.

# ఐటిడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరం లో వ్యవసాయ, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి

ఏటూరునాగారం ఆగస్ట్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: శుక్రవారం ఐటిడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరం లో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి వ్యవసాయ, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, రైతులను అన్ని విధాల ఆదుకోవడం కోసం, సహాయం చేస్తూ రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్యాంకర్లు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు.గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలు విజృంభిస్తుండడంతో. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. ప్రజలు ఎవరు కూడా జ్వరాల బారిన పడి మృతి చెందవద్దన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.ములుగు జిల్లాలో పని చేసే ఉద్యోగులు అందరూ కూడా మంచి సామర్థ్యం నైపుణ్యాలు ఉన్నవారే పని చేస్తున్నారని అదే విధంగా తమ సామర్థ్యాలను పదును పెడుతూ నూతన ఆలోచనలు, నూతన విధానాలు పరిపాలన కి తీసుకురావాలని ఉద్యోగులకు సూచించారు.



ఉద్యోగులు పని చేసే ప్రాంతాలలో తలెత్తే సమస్యలను ఏ విధంగా పరిష్కరిచాలోఆలోచించాలని , అధికారులు ప్రజలకోసం చేసే మంచి పనులు చరిత్ర లో నిలిచిపోతాయని, జిల్లాలో పని చేసే ప్రతి ఉద్యోగి పోటీ తత్వం తో పని చేస్తూ ములుగు జిల్లాను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్



హెచ్ ఓ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ జగదీశ్వర్, మెడికల్ క ప్రిన్సిపాల్ మోహన్ లాల్, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు, వైద్య అధికారులు, మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై మేనేజర్ రాంపతి , ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంపీఓ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

**- 75 లక్షలతో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం.**
**- 30 లక్షలతో అదనపు తరగతి గదులు.**
**- మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క**

ఏటూరునాగారం ఆగస్ట్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రాజు ను చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క అన్నారు.మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాల్లో శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్ర అధ్యక్షతన అగ్రికల్చర్ అధికారులు. బ్యాంకర్లు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సీతక్క మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా. రైతులను అన్ని విధాల ఆదుకోవడం కోసం. సహాయం చేస్తూ. రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్యాంకర్లు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు. వైద్య ఆరోగ్యశాఖ



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలు విజృంభిస్తుండడంతో. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. ప్రజలు ఎవరు కూడా జ్వరాల బారిన పడి మృతి చెందవద్దన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో



30 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన అదనపు గదులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం వై జంక్షన్ నుండి ఏటూర్ నాగారం చాపల మార్కెట్ వరకు 75 లక్షల నిధులతో సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులు ప్రారంభించారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర్. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా. తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పెరుమాళ్ళ పిచ్చమ్మ కి విప్లవ జోహార్లు అర్పించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ నాగయ్య

**- కామ్రేడ్ పిచ్చమ్మ భౌతిక కయానికి ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు.**

తొర్రూరు. ఆగస్టు 30(నిజం న్యూస్)కామ్రేడ్ పెరమాండ్ల పిచ్చమ్మ భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి పుష్పాంజలు ఘటించి నివాళులర్పించిన సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య. జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బ్రతికిన అమర జీవీ కామ్రేడ్ పెరుమాళ్ళ జగన్నాదం గారి జీవిత బాగస్వామి కామ్రేడ్ పెరుమాళ్ళ పిచ్చమ్మ 83 సం,, అనారోగ్యంతో తేది 29 నాడు సా, 7 గం,, లకు మరణించారు వారి భర్త సిపిఎం నాయకులు కామ్రేడ్ పెరుమాళ్ళ జగన్నాదం ఆనాడు మానుకోట ప్రాంతంలో భూస్వామ్య గుండాలు సాగించిన దౌర్జన్యాలకు వెతిరేకం గా ప్రజల పక్షాన పోరాడిన కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ జగన్నాధం గారు వీరు సాగించిన పోరాటలను జిర్నించుకొని భూస్వాములు అతివాద గుండాలతో మిలకత్ అయి కామ్రేడ్ జగన్నాదం ను 1981 కాంగ్రెస్ , నక్సలైట్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది. జగన్నాధంకు అండగా నిలిచినా కామ్రేడ్ పిచ్చమ్మ నేటికీ ఎర్రజెండా ముద్దు బిడ్డగా నిలిచారు.




వీరికి ముగ్గురు కొడుకులు ఒక కుమార్తె వున్నారు ఇందులో వీరి రెండవ కుమారుడు కామ్రేడ్ పెరుమాళ్ళ తిలక్ బాబు వారి ఆశయ సాధనలో సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి గా పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూర్ మండల కార్యదర్శి %ఎం% యాఖుబ్, గుద్దేటి సాయమల్లు ఉమ్మగాని యాకయ , కొత్త వెంకటరెడ్డి,మార్క సుధాకర్, సోమయ్య, వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు తిలక్ బాబు లెనిన్ బాబు, పుష్పలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా దినోత్సవ సంబరాలు




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (నిజం న్యూస్)జిల్లా కేంద్రంలో గురువారం స్థానిక మినీ స్టేడియం నందు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయము ఏడు గంటలకు ర్యాలీ నిర్వహిం చారు. ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ట్రైన్ కలెక్టర్ గరీమా నరుల క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు యువజన సంఘాలు పుర ప్రముఖులు పిడి మరియు పి ఈ టి ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొని స్థానిక స్టేడియం నుండి నారాయణపేట వీధుల వెంబడి ర్యాలీని నిర్వహించి క్రీడా ఆవశ్యకతను స్లోగన్ల రూపంలో తెలియజేశారు. క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ అంశాల పైన ఆట పోటీ లు నిర్వహించారు. ఆటో పోటీలలో గెలుపొందిన వారికి స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల అవశ్యకత వాటి వల్ల ఉపయోగాలు భవిష్యత్తులో పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. డి వై ఎస్ ఓ వెంకటేష్ మాట్లాడుతూ ఒక్క క్రీడల వల్లనే విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుందని క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని ప్రతి వ్యక్తి ఏదో ఒక క్రీడలు అలవర్చుకొని రోజు ప్రాక్టీస్ చేయాలని శారికంగాను మానసికంగానూ దృఢంగా ఉండాలన్నారు. అలాగే నారాయణ పేట జిల్లా నుండి ఈ అకాడమీ సంవత్సరంలో జాతీయ స్థాయిలో 41 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని వారిలో 8 బంగారు, ఆరు రజితము ,4 బ్రౌంజ్ పథకాలను సాధించడం జరిగిందన్నారు. జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు యువకులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని ఈ జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.

## దొంగతనం కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష 200 రూపాయల జరిమానా



**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

వనపర్తి బ్యూరో 31 ఆగస్టు (నిజం న్యూస్) : పోలీస్ స్టేషన్ వనపర్తి రూరల్ కేసు నెంబర్ 66/ 2023 కోర్టు కేసు నెంబర్ 369/2023 .ఈ సందర్భంగా వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి కేసు యొక్క వివరాలు తెలుపుతూ తేదీ 09.05.2024 రోజున వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన మండ్ల ఎల్లమ్మ గ్రామము కడుకుంట్ల తను తన సొంత ఇంటి ముందు నిద్రిస్తూ ఉండగా కడుపుకుంట్ల గ్రామానికి చెందిన పానుగంటి రాములు మధ్య రాత్రి తన దగ్గర ఉన్న ఆకు సంచిలో గల 2000 రూపాయలను దొంగలించినాడు అని దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై ప్రస్తుత వనపర్తి టౌన్ 2 ఎస్సై రామరాజు కేసు నంబరు 66/2023 %ఖ/ం% 379 ఐపిసి గా నమోదు, విచారణ చేసి కడుకుంట్ల గ్రామానికి చెందిన పానుగంటి రాములు తండ్రి వెంకటయ్య వయసు 36, ఇతనిపై కేసు కు సంబంధించిన చార్జిషీట్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నందు ఛార్జ్ షీట్ వేయడం అయినది, అప్పటినుండి ఇప్పటివరకు కేసు విచారణ జరుగుతున్నదితేదీ 14.05.2023 రోజున నేరస్థుడు కడుకుంట్ల గ్రామం కు వచ్చినాడు అని సమాచారంతో వనపర్తి రూరల్ ఎస్ఐ మరియు సిబ్బంది గ్రామానికి వెళ్లి నేరస్థుడు పానుగంటి రాములు పోలీసులను చూచి తప్పించుకొని పోవుచుండగా వెంబడించి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చి విచారించగా దొంగతనం చేసి ఎత్తుకొని పోయినాను అని ఒప్పుకున్నాడు అప్పటినుండి వనపర్తి సెకండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు నడుస్తున్నది 09 మంది సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత,మరియు కోర్టు కానిస్టేబుల్ ఖాదర్, పిసి 3028 సాక్షులను జడ్జి ముందర ప్రవేశపెట్టి వాదోపవాదములు విన్న రెండవ అడిషనల్ జడ్జి శ్రీమతి జానకి కేసు నేరస్తునీపై నేరము రుజువు కావడంతో నేరస్తునికి ఒక సంవత్సరం జైలు శిక్ష, 200 రూపాయలు జరిమానా విధించడం జరిగినది.వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపిఎస్ ఆదేశానుసారం సీఐ వనపర్తి మరియు ఎస్సై వనపర్తి రూరల్ సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేయడం జరిగింది.ఆరోజు నుండి ఈరోజు వరకు వనపర్తి రెండవ అడిషనల్ కోర్టు లో కేసు విచారణ జరిగింది. ఈరోజు రెండవ అడిషనల్ జడ్జ్ వనపర్తి శ్రీమతి జానకి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన%శీ%దున నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష 200 రూపాయల జరిమానా విధించడం జరిగినది.నేరస్థులకు శిక్ష పడడానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి సునీత,తన వాదనలు వినిపించారు, కోర్టు కానిస్టేబుల్ ఖాదర్, కోర్టు వర్టికల్ ఇంచార్జ్ సహకరించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను మరియు ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## జిల్లాలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్30, (నిజం చెపుతాం)సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పత్రిక ప్రకటన తెలియపరుస్తూ సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిలో శానిటేషన్, ఇతర విభాగాలలో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ కార్మికులతో పని చేయించు కోవడం పై చూపిస్తున్న శ్రద్ధ వారి సమస్యలను పరిష్కరించడంలో ఇటు అధికారులకు అటు పాలకవర్గ సభ్యులు ఎందుకు చూపించడం లేదని మండి పడ్డారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో పని చేస్తున్న కార్మికులకు రావాల్సిన పిఆర్సి ఏరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని, సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న పిఎఫ్ ఇతర సమస్యలను పరిష్కరించాలని, ఇఎస్ఐ, హెల్త్, ఐడెంటిటీ కార్డులు అందించాలని, బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ఇవ్వవలసిన పనిముట్లు, సేఫ్టీ కిట్స్, రక్షణ సామాగ్రిని అందించాలని అనేక సార్లు అధికారులకు తెలియజేసిన సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికుల సమస్యలపై మున్సిపల్ పాలకవర్గ సభ్యులైన కౌన్సిల్ సమావేశాలలో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (నిజం న్యూస్) నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలో గురువారం కళాశాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, టీఎస్ ఎంఐడిసి ఈ ఈ జైపాల్ రెడ్డి తో సమీక్ష నిర్వహించారు. కళాశాల ప్రారంభం తర్వాత నిర్వహణకు ఇంకా ఎలాంటి సౌకర్యాలు కల్పించాలని కళాశాల ప్రిన్సిపల్ ను కలెక్టర్ అడిగారు. ముఖ్యంగా రవాణా సౌకర్యం కోసం బస్సు అవసరమని ప్రిన్సిపల్ కోరగా కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎం తో ఫోన్లో మాట్లాడి బస్ ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే ఆర్టీసీ బస్ చార్జీల రూపంలో చాలా డబ్బు చెల్లించాల్సి వస్తుందని ప్రిన్సిపల్ తో చర్చించిన కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ కు సంబంధించిన ఆరోగ్య వాహిని బస్ ను మెడికల్ కళాశాలకు కేటాయించాలని నిర్ణయించారు. మెడికల్ కళాశాల హాస్టల్ మేనేజ్మెంట్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కేంద్రంలోని చిన్న పిల్లల ఆస్పత్రిలో చిన్నపిల్లల వైద్యనిపుణుడు క్రాంతి కుమార్ సేవలు చాలా అవసరమని, కానీ ఆయన మద్దూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయ్యారని, డిప్యూటేషన్ పై ఆయనను మళ్ళీ చిన్నపిల్లల ఆసుపత్రికి రప్పించాలని ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ కలెక్టర్ ను కోరగా అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. జిల్లాలో ఉన్న 53 మంది ఎం.ఎల్.హెచ్.పి లలో పదిమంది పేర్లు ఇస్తే మద్దూర్, కోస్గి ఆరోగ్య కేంద్రాలలో వారిని సర్దుబాటు చేస్తానని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. జిల్లా ఆస్పత్రితో పాటు మద్దూర్ కోస్గి మక్తల్ ఆస్పత్రులలోనూ మందుల కొరత తీవ్రంగా ఉందని డాక్టర్ మల్లికార్జున్ తెలపగా, తాను మద్దూర్, కోస్గి ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన సమయంలో మందుల కొరత సమస్య తన దృష్టికి వచ్చిందని ఈ నెల 15 వరకు మందులు సరఫరా అయ్యేలా చూస్తానని కలెక్టర్ చెప్పారు. అయితే జిల్లా ఆస్పత్రికి సంబంధించి వంద పడకల వరకే బడ్జెట్ ఉందని, ఇప్పుడు 220 పడకల మందులకు బడ్జెట్ అవసరం ఉంటుందని సూపర్డెంట్ మల్లికార్జున్ కలెక్టర్ కు వివరించగా, స్పందించిన కలెక్టర్ 220 పడకలకు సంబంధించిన మందుల ఇండెంట్ లెటర్ తయారు చేసి ఫైల్ తనకు పంపించాలని సూచించారు. మెడికల్ కళాశాలలో పనిచేసేందుకు అదనంగా మరో 20 మంది పారిశుద్ధ కార్మికులు అవసరం ఉందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ చెప్పడంతో అందుకు కలెక్టర్ సమ్మతించారు. జిల్లా సమీకృత భవనం ( నూతన కలెక్టరేట్ భవనం) నిర్మాణ పనులు చాలా నెమ్మదిగా కొనసాగుతున్నాయని, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఈ ఈ, డీ ఈ లను ఆదేశించారు. అసలు అక్కడ నిర్మాణ పనులు కొనసాగడమే లేదని, పనులను ఆర్ అండ్ బి అధికారులు పరిశీలిస్తున్నారా? లేదా? సంబంధిత కాంట్రాక్టర్ కు నోటీసులు ఇవ్వాలని చెప్పారు. వీటితో పాటు మక్తల్ లో నిర్మించే వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, మద్దూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని టీఎస్ ఎంఐడిసి అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టుల ప్రగతి నివేదికలపై సమీక్ష...

**- జిల్లా కలెక్టర్ మీటింగ్ అంటే అంతా చులకనా ?**
**- పనితీరు మెరుగు పర్చుకోకపోతే సస్పెండ్ చేస్తా. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (నిజం న్యూస్)శాఖపరంగా పనితీరు మెరుగు పరచుకోకపోతే సస్పెండ్ చేస్తానని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఐసిడిఎస్ సూపర్ వైజర్లను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల ప్రగతి నివేదికలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నారాయణపేట, మక్తల్, మద్దూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని సిడిపిఓలు, సూపర్ వైజర్ల పనితీరు అసలేం బాగా లేదని అన్నారు. ఆగస్టు నెలలో సిడిపివోలు, సూపర్ వైజర్లు తమ పరిధిలోని ఎన్ని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారని అడిగి తెలుసుకున్నారు. కేవలం ఒకటి, రెండు కేంద్రాలను పరిశీలించిన సూపర్ వైజర్ లపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దూర్ సెక్టార్ లోని సూపర్ వైజర్ పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాగే ఉంటే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. సిడిపివోలు, మిగతా సూపర్ వైజర్లు కూడా పనితీరు మార్చుకోకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. సమీక్షా సమావేశానికి అరగంట ఆలస్యంగా వచ్చిన మద్దూర్ సిడిపిఓ, ఆ సెక్టార్ కు చెందిన ముగ్గురు సూపర్ వైజర్ల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. జిల్లా కలెక్టర్ మీటింగ్ అంటే అంత చులకనా ? మీకు అని నిలదీశారు. కథలు, కారణాలు చెప్పకుండా పని చేసి చూపించాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం తో పాటు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించిందని, అలాంటి శాఖలో మీరు ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తే ఇకపై సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని అన్నారు. మద్దూరు ప్రాజెక్టులో ఎంతమంది సూపర్ వైజర్లు ఉన్నారో కూడా తెలియక పోతే ఎలాగని సిడిపిఓ ను ప్రశ్నించారు. సమావేశానికి హాజరు కానీ మక్తల్ సిడిపిఓ కు ఫోన్ చేసి తనను కలవమని చెప్పాలని ఇంచార్జ్ డి డబ్ల్యు ఓ జయ బాయి కి కలెక్టర్ సూచించారు. మూడు ప్రాజెక్టుల పరిధిలోని శాఖపరమైన నివేదికలను చూసి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్పుడు లెక్కలు చూపి తనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ తో జరిగే సమావేశానికి వచ్చేటప్పుడు సమగ్ర వివరాలతో పూర్తిస్థాయి నివేదికను తయారు చేసుకుని రావాలని విషయం తెలియదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడు రోజుల్లో సమగ్ర వివరాలతో కూడిన నివేదికను తనకు పంపించాలని సిడిపిఓ లు, సూపర్ వైజర్లను ఆమె ఆదేశించారు. అప్డేట్ లు లేవు.. ఫాలో అప్ లు ఉండవు.. ఒక్క పాజిటివ్ నివేదిక కూడా లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వచ్చే నెల మళ్ళీ సమీక్ష చేస్తానని అప్పుడు కూడా ఇదే రిపీట్ అయితే ఎంతటి వారికైనా సస్పెండ్ చేస్తానని పేర్కొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్




వేములవాడ,ఆగస్ట్ 30(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో నిత్యం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని పాఠ్యాంశాలు చదివించాలని ఉపాధ్యాయులకు డీఈవో రమేశ్ కుమార్ సూచించారు. నేరుగా తరగతి గదిలోకి వెళ్లి పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆఫీస్ కార్యాలయంలో హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి, ఎందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. . అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ ఎం పెట్టారో, మధ్యాహ్నం ఎం భోజనం తయారు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు . భోజనం తయారు చేసే గదిని పరిశీలించి, నిర్వాహకురాలితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పాఠశాలలో జ్వరం తో బాధపడుతున్న ముగ్గురు విద్యార్థులను పరిశీలించి, వారికి తగ్గిన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రతి సబ్జెక్టు పై అవగాహన వచ్చేలా బోధించాలని, ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టిన అంగన్వాడీ ఉద్యోగులు

**- అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి:**
**- టీచర్లకు 2 లక్షలు, ఆయాలకు 1లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి:**
**- వేతనంలో సగం పెన్షన్ అందించాలి:**
**- సిఐటియు నాయకులు:**






రాజన్న సిరిసిల్ల కలెక్టరెట్, ఆగస్ట్30, (నిజం చెపుతాం)సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ ప్రకారం 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ టీచర్ కు 2 లక్షలు, అయాకు1లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అదే విధంగా వేతనంలో సగాన్ని పెన్షన్ గా అందించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి అనంతరం జాయింట్ కలెక్టర్ కి, జిల్లా సంక్షేమ అధికారులకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్న పిల్లలకు విద్య బోధనను అందిస్తూ ప్రతి ప్రభుత్వ పథకాలలో భాగస్వాములుగా పని చేస్తూ సేవలు అందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను జూలై - 1 నుండి విధులకు హాజరు కావద్దని సర్కులర్ జారీ చేయడం జరిగిందన్నారు. వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు సంబంధించి గత ప్రభుత్వంలో 24 రోజుల సమ్మె సందర్భంగా అప్పుడు ఉన్నటు వంటి మంత్రి గారు సంబంధిత అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం టీచర్ కు 2 లక్షలు, హెల్పర్ కు 1లక్ష రూపాయలు కాకుండా పాత జీవో నెంబర్ 10 ప్రకారమే అంగన్వాడీ టీచర్ కు 1లక్ష రూపాయలు హెల్పర్ కు 50 వేల రూపాయలు ఇస్తామని సర్క్యులర్ లో పేర్కొనడంతో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపట్టి వేలాది మంది అంగన్వాడి ఉద్యోగులతో చలో హైదరాబాద్ ఐసిడిఎస్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపట్టిన సందర్భంగా కమిషనర్ గారు అంగన్వాడి ఉద్యోగులకు సంబంధించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 2 లక్షలు, హెల్పర్ లకు 1లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, అదే విధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు కూడా అసెంబ్లీ సాక్షిగా ఇతర అనేక సందర్భాల్లో ప్రభుత్వ మీటింగులు, సమావేశాల్లో కూడా బహిరంగంగా హామీ ఇచ్చి కూడా అంగన్వాడీలకు అన్యాయం చేసే విధంగా అధికారులు కొన్ని జిల్లాలలో టీచర్లకు 1లక్ష రూపాయలు హెల్పర్ కు 50 వేల రూపాయలు మాత్రమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబ్బులను అకౌంట్ల లో జమ చేయడం జరుగుతుందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే మానుకొని అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 2 లక్షలు, హెల్పర్ లకు 1లక్ష రూపాయలు వెంటనే అందించాలని, రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్లు ఆయాలకు వేతనంలో సగాన్ని పెన్షన్ గా అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గారి ద్వారా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, అంగన్వాడి టీచర్లు రహీమునిస, సరోజన, తులసమ్మ, కళావతి, శాంతమ్మ, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి ఎస్సీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- స్వచ్ఛత.. పరిశుభ్రత పాటించాలి**
**- ప్రాథమిక పాఠశాల సందర్శన**



చందుర్తి ఆగష్టు 30(నిజం చెపుతాం)వర్షాకాలం సీజన్ దృష్యా వసతి గృహాల్లో స్వచ్ఛత.. పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.చందుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని స్టోర్ రూం, టాయిలెట్స్, కిచెన్, గదులు, రిజిస్టర్లు పరిశీలించారు. మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని డీఎస్ సీడీఓ విజయ లక్ష్మిని అడుగగా, 35 మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోజు ఉదయం ఏమి టిఫిన్ పెట్టారని తెలుసుకోగా, అటుకులు, సేమియా ఇచ్చామని చెప్పారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మ్యాథ్స్ చేయించి.. ఇంగ్లీష్ చదివించి అనంతరం కలెక్టర్ చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మ్యాథ్స్ సమస్యలను పరిష్కరింపజేశారు. ఇంగ్లీష్ లెసన్స్ చదివించారు. పిల్లలు రాయడం, చదవడం, సమస్యల పరిష్కారంలో ముందు ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే ఆవరణలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఉన్నారు

## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**- కోనరావుపేట మండల బీజేపీ అధ్యక్షులు గొట్టే రామచందర్**



కోనరావుపేట,ఆగష్టు 30( నిజం చెపుతాం )భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గొట్టే రామచందర్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డవేని గోపి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు విరివిగా పాల్గొని బిజెపి సభ్యత%శీ% పొందడానికి కృషి చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆధునిక అగ్ర రాజ్యం తో పోటీ పడుతూ అభివృద్ధి లో దూసుకుపోతుందని అన్నారు.ప్రజలకు బిజెపి పైన నమ్మకం పెరిగిందని రాబోవు రోజుల్లో బిజెపిని దేశం మొత్తంగా ప్రజల పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు గొట్టె రాంచంద్రం, కార్యక్రమంలో మిరియాలు బాలాజీ, మోతుకు మోహన్,ఆకుల నాగరాజు బెంద్రపు శ్రీనివాసరెడ్డి,బీజేవైఎం సురేష్,దిలీప్,తిరుపతి,భాస్కర్ శ్రీను, కుస సురేష్,అబ్బసాని రాములు,చింతల పర్శరాములు, రమేష్,లచ్చిరెడ్డి,రాము, రాజు మల్లేష్,,వీరమళ్ళు కార్యకర్తలు పాల్గొన్నారు

# చట్టాలపై అవగాహన సదస్సు



సత్తుపల్లి కాంసెన్సీ (నిజం చెప్తా న్యూస్) వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణంలో వెలిగా ఆఫీస్ నందు చట్టాలపై అవగాహన సదస్సు పెట్టుటకై అక్కడ వనిచేస్తున్నటువంటి ఏపిఎం గారితో మాట్లాడటం జరిగినది చట్టాలపై హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు సమాజంలో జరుగుతున్న బాలికలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు ఇలా రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారు అందుచేత చట్టాలపై అవగాహన కల్పించాలని ఒక సంకల్పంతో ముందుకు ప్రయాణం చేస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు చట్టాలు మానవ హక్కులు వినియోగదారుల హక్కులు సమాచార హక్కు చట్టం పోక్సో చట్టం బాల్య వివాహ చట్టం ఆన్లైన్లో మోసాలు ఇలా రకరకాల చట్టాలు ఉన్నా కానీ అత్యాచారాలు ఆగటం లేదు హాస్పిటల్లో కూడా ఆడపిల్లలకి చోటు లేదు స్కూళ్లల్లో కూడా లేదు ఎన్ని చట్టాలు ఉన్నా అత్యాచారాలు ఆగటం లేదు అందుచేత ఈ యొక్క చట్టాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆంక్షతో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బోడపాటి దాసు తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు యనమల రుక్మిణి తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న యేసు మనీ కిరణ్ మహేంద్ర నాథ్ వెంకటేశ్వరావు విజయ రావు కుమారి తదితరులు పాల్గొనడం జరిగిసత్తుపల్లి కాంసెన్సీ (నిజం చెప్తా న్యూస్) వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణంలో వెలిగా ఆఫీస్ నందు చట్టాలపై అవగాహన సదస్సు పెట్టుటకై అక్కడ పనిచేస్తున్నటువంటి ఏపిఎం గారితో మాట్లాడటం జరిగినది చట్టాలపై హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు సమాజంలో జరుగుతున్న బాలికలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు ఇలా రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారు అందుచేత చట్టాలపై అవగాహన కల్పించాలని ఒక సంకల్పంతో ముందుకు ప్రయాణం చేస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు చట్టాలు మానవ హక్కులు వినియోగదారుల హక్కులు సమాచార హక్కు చట్టం పోక్సో చట్టం బాల్య వివాహ చట్టం ఆన్లైన్లో మోసాలు ఇలా రకరకాల చట్టాలు ఉన్నా కానీ అత్యాచారాలు ఆగటం లేదు హాస్పిటల్లో కూడా ఆడపిల్లలకి చోటు లేదు స్కూళ్లల్లో కూడా లేదు ఎన్ని చట్టాలు ఉన్నా అత్యాచారాలు ఆగటం లేదు అందుచేత ఈ యొక్క చట్టాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆంక్షతో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బోడపాటి దాసు తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు యనమల రుక్మిణి తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న యేసు మనీ కిరణ్ మహేంద్ర నాథ్ వెంకటేశ్వరావు విజయ రావు కుమారి తదితరులు పాల్గొనడం జరిగి

# అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల మంజూరు చేయాలని ప్రజాభవన్ ల్లో వినతి పత్రం అందజేత.



కరకగూడెం ఆగస్ట్ 30 (నిజంన్యూస్):కరకగూడెం మండల పరిధిలోని తాటిగూడెం గ్రామపంచాయతీ ఇప్పచెట్టు గుంపు గ్రామం లో అంగన్వాడి మరియు ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రజాభవన్లో వినతి పత్రం అందజేసిన ఇప్ప చెట్టు గుంపు గ్రామస్తులు తమ పిల్లలు కిలోమీటర్ దూరం పైగా ప్రధాన రోడ్డు నడిచి వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల పిల్లలు స్కూల్ కి వెళ్లి ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులు భయం భయంగా రోడ్డు వైపు ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ ప్రధాన రహదారిపై భారీ వాహనాలు తిరగడం వల్ల పిల్లలు స్కూల్స్ వెళ్లి వచ్చేంతవరకు ఏ విషాద వార్త వినాల్సి వస్తుందో అని బయందోళన చెందుతున్నారు. ఈ భయంతో ముఖ్యమంత్రి ప్రజాభవన్ లో ఇప్ప చెట్టు గుంపు గ్రామస్తులు వినతి పత్రం అందజేసి తమ గోడును చెప్పుకున్నారు . వీరి బాధలు పోవాలంటే ముఖ్యమంత్రి అంగన్వాడీ మరియు ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో దుర్గం ప్రేమ్ కుమార్, దుర్గం ప్రసాద్, జాడి విజయ్ కుమార్, జాడి కోటేశ్వరరావు, గోగు శ్రీనివాస్, జాడి సంజివ, చప్పటి ప్రశాంత్ దుర్గం ముసలయ్య జాడి సాంబశివరావు, జిమ్మిడి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

# చిరువ్యాపారులకు రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం

**- భద్రాచలం ఏయస్ పీ అంకిత్ కుమార్ సంఖ్వార్**




భద్రాచలం ఆగస్టు 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జీవనోపాధి కోసం రోడ్డుపై కూరగాయలు,పండ్లు,టీ లు కాఫీలు టిఫెన్లు అమ్ముకుని జీవనం సాగించే లబ్ధిదారులైననక్క సుబ్రమణ్యం ఇనుములప్రవీణ్ షేక్ గౌస్య మణి తదితర చిరువ్యాపారులకు 60 వేల రూపాయల విలువ గల తోపుడు బండ్లను చార్జబుల్ దీపాలను అందించి రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం అని అభినందిస్తూ ఈ ప్రాంతంలో రోటరీ క్లబ్లులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా పాల్గొన్న భద్రాచలం ఏ యస్ పీ ఐపీయస్ అధికారి అంకిత్ కుమార్ సంఖ్వార్ పేర్కొన్నారురోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ అధ్యక్షులు డా.రమేష బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నరు డాబూసిరెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యదర్శి చెరుకుమిల్లి శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ ధనికొండ రాఘవయ్య కార్యదర్శి రొటేరియన్ గంజి సంపత్ లతో పాటు ముఖ్యఅతిధి ఏయస్పీ చేతులమీదుగా రోటరీ క్లబ్ ఆప్ రివర్ సైడ్ నందు నూతన సభ్యులుగా చేరిన బొలిశెట్టి రంగారావు రిటైర్డ్ ఈ ఈ ప్రభాకర్ మరియూ నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ గా ఐఏఎస్ ఆఫీసర్ ను నియమించాలి. జి.ఎస్ పి.డిమాండ్



భద్రాచలం ఆగస్టు 30 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఐ టి డి ఏ ధర్నా చౌక్ లో పాయం సన్యాసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయంసత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీకి కేంద్ర బిందువుగా భద్రాచలం కలెక్టర్ ఆఫీసు నుండి గత ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చాయి అలాగనే భూమి సమస్యలు కూడా పరిష్కారం అయ్యాయిగతంలో ఈ ఆఫీసు నుండి ఎంతోమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఆదివాసీలకు సేవలు అందించాలని గుర్తు చేశారుఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లను కాగజ్ నగర్ బాన్సువాడ మిర్యాలగూడ బోధన్ తాండూర్. కాటారం. ఉట్నూరు సబ్ డివిజన్లకు సబ్ కలెక్టర్లుగా ఐఏఎస్ ఆఫీసర్ ను నియమించారని అన్నారు భద్రాచలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కాబట్టి ఇక్కడ తక్షణమే ఒక ఐఏఎస్ఆఫీసర్.నునియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భద్రాచలం కేంద్రంగా షెడ్యూల్ చట్టాలు ఎల్ టి ఆర్ 1 బై 70 చట్టం ఏమాత్రం పటిష్ట అమలుకు నోచుకోవడం లేదని విచ్చలవిడిగా బహుళ అంతస్థ భవనాలు పుట్టగొడుగుల్లా వె లుస్తున్నాయని వీటిపై సబ్ కలెక్టర్ ఆఫీసు నుండి మరియు భద్రాచలం తాసిల్దార్ ఆఫీస్ నుండి అక్రమ భవనాల పైన దృష్టి సారించడం లేదని ఆరోపించారు.సంవత్సరం కాలం నుండి ఆర్ డి ఓ ఆఫీస్ లో ఎల్ టి ఆర్ కేసులు నడవడం లేదని అన్నారుభద్రాచలం సబ్ కలెక్టర్గా ఐఏఎస్ఆఫీసర్.నునియమించాలని కొన్ని ప్రధాన డిమాండ్లతో కూడిన సమస్యలపై సెప్టెంబర్ 30న ఐటీడీఏ భద్రాచలం ధర్నా చౌక్ లో రిలే దీక్షలు కొనసాగిస్తామని వెల్లడించారు ఈ యొక్క కార్యక్రమంలో సున్నం సుబ్బయ్య కాకా జోగారావు పాల్గొన్నారు.

# సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కరకట్ట నిర్మాణ భూములపై.. ఆరా ఆర్డీవో



చర్ల ఆగస్టు 29 (నిజం న్యూస్ ) సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణంలో పోయిన భూములను ఆర్డీవో రవీంద్రనాథ్. ఆరా తీశారు తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ శ్రీనివాస్ ను వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దిపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామ సభకు ఆయన హాజరయ్యారు.కరకట్ట నిర్మాణంలో భూములు పోయిన రైతులతో మాట్లాడారు. రైతుల నుండి భూమి వివరాలను సేకరించారు. కుదునూరులో కరకట్ట నిర్మాణంలో భూములు పోయిన రైతుల వద్ద నుండి దరఖాస్తులనుసేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కింద కర కట్టనిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు ఏమైనా తేడాలు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందేందు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట తాహసిల్దార్. ఎం.శ్రీనివాస్.ఆర్ఐ. వరలక్ష్మిసిబ్బంది ఉన్నారు

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యము,నిత్యవసర వస్తువుల పంపిణీ

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**
**- 27 నిరుపేద కుటుంబాలకు బియ్యం,నిత్యవసర వస్తువుల పంపిణీ**



భద్రాచలం ఆగస్టు 30 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖి జాతీయ మహిళా మండలిఆధ్వర్యంలో ఏలూరులో పెద్ద సంఖ్యలో నిరుపేదలకు బియ్యము,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగినది ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లాలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా సంతోషంగా ఉన్నదని, ఆంధ్రప్రదేశ్ లో ని అన్ని జిల్లాలలో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిరుపేదలను, రెక్కాడితే గానీ డొక్కాడని వారిని ఆదుకుంటామని, వృద్ధులను, బాల, బాలికలను ఆదుకోవడమే సఖీ జాతీయ మహిళా మండలి యొక్క ముఖ్య ఉద్దేశమని నరాల సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్, ఏలూరు జిల్లా అధ్యక్షురాలు చవ్వాకుల లీలారాణి ఆధ్వర్యంలో జరిగినది. లీలారాణి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పేదవారికి నిత్యవసర వస్తువులు పంచడంలో తన భూమికను పోషించడం జరిగిందిఏలూరు జిల్లా అధ్యక్షురాలు,విజయవాడ జిల్లా అధ్యక్షురాలు,రాజమండ్రి జిల్లా అధ్యక్షురాలు,వైజాగ్ జిల్లా అధ్యక్షురాలు రాఖీలు కట్టడం జరిగినదిఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నిరుపేదలు పాల్గొని బియ్యము నిత్యవసర వస్తువులు అందుకొని చాలా సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సోదరీమణి నేషనల్ కోఆర్డినేటర్ రాయల సంధ్య, సోదరీమణి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అనికా గౌరీ, నేషనల్ సెక్రటరీ చావా శాంతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగ భక్తుల మంగాదేవి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ షాహిన్, ఏలూరు జిల్లా జనరల్ సెక్రటరీ మేరీ, రాజమండ్రి జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వైజాగ్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి తదితర మహిళా సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

# ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు రద్దు చేయాలని రిలే నిరాహారదీక్షలు




భద్రాచలం ఆగస్టు 30 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్గీకరణ పోరాట సమితి అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు రద్దు చేయాలని, రాజ్యాధికారం వైపు అడుగులు పడుతున్న నేపథ్యంలో దళితులు ఎక్కడ అధికారం చేపడతారో అని దళితుల ఐక్యత చూసి ఓర్వలేక అధికార వ్యామోహంతో ఉన్న కొన్ని అగ్రకులమనువాదులుఅన్నదమ్ములు గా ఉన్న దళితులను విడదీసి రాగ ద్వేషాలు రెచ్చగొట్టి ఉసుగొలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని దళితులు మేలుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ముంపు మండలాల ఇంచార్జ్ దేగల వంశీ మాట్లాడుతూ మహానుభావుడు బి ఆర్ అంబేద్కర్ గారు ఈ దేశానికి యిచ్చినటువంటి రాజ్యాంగాన్ని మార్చే మొత్తం ఎస్సీ ల కు ఉన్నటువంటి రిజర్వేషన్ తొలగించే కుట్రలో భాగమే ఈ వర్గీకరణ అని కొన్ని రాజకీయ పార్టీలు దళితులను కొన్ని వర్గాలను పావులగా వాడుకుంటుంది అని అది నా దళిత ప్రజానీకం గమనించాలి అని మాలలు ముందు వరసలో ఉండి అట్టడుగు లోని అన్ని వర్గాలను కలుపుకొని అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగాన్నికాపాడుకుంటామని ,మా ప్రాణాలు సైతం అర్పిస్తమని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వర్గీకరణ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ , దేగల వంశీ, శివ, సరేళ్ల వెంకటేష్, శ్రీను , సందీప్, వెంకన్న , రాఘవులు, రామకృష్ణ, కార్తీక్, సత్తిబాబు, సురేష్, వెంకటేశ్వర్లు, ఉప్పెర్ల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్ పొదెం వీరయ్య



భద్రాచలం ఆగస్టు 30 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా అక్కడ ఉన్న వ్యాధిగ్రస్తులతో వారి ఆరోగ్య సమస్యలుతెలుసుకుని,వైద్యాధికారులతో చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అందరిని ఈ రెండు నెలలు తస్మాత్ జాగ్రత్త వహించాలని, విధులు పట్ల అలసత్వం వహిస్తే తీవ్ర పర్యావసనం ఎదురుకోవాల్సి వస్తుందనిఇప్పటివరకు వారు చేసిన సేవలకుఅభినందిస్తూ.గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులు పట్ల శ్రద్ధ వహించవలసిందిగా మండల అభివృద్ధి అధికారికి చరవాణిలో మాట్లాడటం జరిగిందిపరిసరాల పరిశుభ్రత పై గిరిజన గ్రామాల్లో ప్రత్యేకడ్రైవ్.నిర్వహించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

# పురి ఇళ్ళు కాలిపోయిన వారికి నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం ఆగస్టు 30 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం మండలం యర్రబోరు గ్రామంలో పర్శిక.కిరణ్ పురి ఇళ్ళు కాలిపోయి ఇబ్బందులు పడుతున్న వారికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, మామిడి పుల్లారావు, భూక్య రంగా,ఆకుల వెంకట్ , రసమళ్ళ రాము, అది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష



భద్రాచలం ఆగస్టు 30 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సారపాక,గత19 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ లో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2024-2025 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుట కు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ ఈనెల01-09-2024 ఆదివారం ఉదయం 9:30 ని: లకు బ్రిలియంట్ స్కూల్ కాలేజ్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలియజేసారు.మెంటల్ ఎబిలిటీ, మాథ్స్,లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రైవేట్ మరియు గవర్నమెంట్ స్కూల్ ల లో 5 వ తరగతి చదువుతున్న తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని ఈ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు బి.ఎన్. ఆర్ తెలియజేశారు నవోదయ మోడల్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరు పూర్తి వివరాలకు సంప్రదించగలరు. బ్రిలియంట్ స్కూల్ సారపాక సెల్:9866283566, 7675040619.

# ముత్యాలమ్మ గుడిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు

**- తెలంగాణరాష్ట్రఅడవిఅభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్.పొదెం వీరయ్య**



భద్రాచలం ఆగస్టు 30 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలంలో పర్యటించినతెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ముందుగా దుమ్ముగూడెం గ్రామంలో వెలిసిఉన్న ముత్యాలమ్మ తల్లిఅమ్మవారి గుడిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని సాధనంగా మేళతాళాలతో ఆహ్వానించి ఆశీర్వచనం అందించడం జరిగింది.

# గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించాలి... జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్




చర్ల ఆగస్టు 29 (నిజం న్యూస్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేసి ప్రదేశం నిమజ్జనం తేదీ ప్రదేశం సమాచారంలో పోలీస్ శాఖకు తెలియపరచాలని సంబంధిత పోలీస్ స్టేషన్లో ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ పత్రాన్ని చేసుకోవాలని. ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని వృద్ధులు చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మండపాల్లో డీజే లు ఏర్పాటు చేయరాదని అన్నారు మండపాల్లో బ్యాగులు ప్లాస్టిక్ సంచులు వస్తువులు వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు

## మదర్ థెరిసా డిగ్రీ కళాశాల యందు పి.జి. లైఫ్ సైన్స్ కోర్సుల అనుమతి



భద్రాచలం ఆగస్టు 30 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాల యందు ఈ విద్యా సంవత్సరం కు (2024-25) కాకతీయ యూనివర్సిటీ వారు పి.జి.లైఫ్ సైన్స్ కోర్సులు- ఎం.ఎస్సీ బోటనీ, ఎం.ఎస్సీ జువాలజీ , మంజూరు చేశారు. భద్రాచలం ఏజెన్సీ నందు మొట్ట మొదటి సారిగా పి.జి లైఫ్ సైన్స్ విభాగం నందు అనుమతి పొందిన ఏకైక విద్యా సంస్థ మదర్ థెరిసా.ఉన్నత చదువుల కోసం సుదూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లకుండా,ఉన్నత చదువుల సాధన మరియు ఉజ్వల భవిష్యత్ కై ఈ కోర్సులు ఉపయోగ పడతాయి అని వీటిని ఏజెన్సీ విద్యార్థులు ఉపయోగించ కోవాలని,ఉన్నత చదువుల ద్వారా తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని కరెస్పాండంట్ టీ.ప్రభాకర్ చైర్మన్, టీ.భిక్షం ,ప్రిన్సిపాల్ బి.నాగేశ్వరరావు ,మరియు అధ్యాపక బృందం పత్రిక ప్రకటన యందు తెలియచేసారు.

## నిజం న్యూస్ ఎఫెక్ట్

**- అనుమతులు లేని ల్యాబ్ ను సీజ్ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారులు**
**- డి ఎం హెచ్ వో భాస్కర్ నాయక్**



జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగష్టు 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరులోని ప్రైవేట్ హాస్పిటల్స్ పై ఆసుపత్రులు కాసు ఆసుపత్రులు అనే కథనం మనం దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే కథనానికి జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ వారి సిబ్బంది మణుగూరు మండలంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ఇంకా ల్యాబ్ లపై దాడుల నిర్వహించారు. అనధికార పలు ల్యాబ్లను సీజ్ చేశారు. పినపాక నియోజకవర్గం లోని అన్ని మండలాలు పూర్తి ఏజెన్సీ ప్రాంత కావడంతో అమాయక ప్రజలను సీజనల్గా వచ్చే వ్యాధులతో ప్రైవేట్ హాస్పటల్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ అధిక వసూళ్లతో మూడు పూలు ఆరు కాయలుగా వారి వ్యాపారం సాగుతుంది. అమాయక ప్రజలపై ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీ నీ వార్తా కథనాల ద్వారా స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ పలు హాస్పిటలపై అనధికారక లాగులపై దాడుల నిర్వహించి అనధికార ల్యాబ్లను సీజ్ చేశారు.

## బిజెపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం



లోకేశ్వరం, ఆగస్టు 30 (నిజం చెపుతాం) లోకేశ్వర మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బిజెపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని బిజెపి పార్టీ నాయకులు నిర్వహించారు. లోకేశ్వరం మండలం బిజెపి కన్వీనర్ జై సాగర్ రావు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు, నాయకులు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శివ నందీశ్వర, పోచమ్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 30 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండలం మాణిక్యమ్మ గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివ నందీశ్వర, పోచమ్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పిఏసీఎస్ వైస్ ఛైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి తో కలిసి ఆమె పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, వేదపండితులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవార్లకు పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..చక్కటి హహ్లాదకర వాతావరణంలో నిర్మించిన ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్ల చల్లని దీవెనలు మణిక్యమ్మ గూడ వాసులతో పాటు, మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరి పై ఉండాలని ఆమె ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ మంచే పాండు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంగోతురాజు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు పోచారం సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలి



అశ్వారావుపేట, ఆగష్టు -30,(నిజం చెపూతాం) అశ్వారావుపేట మండలంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం మరియు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు ఏవో గారికి మెమోరాండం ఇవ్వటం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతున్న సి పి ఐ యంఎల్ - మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి ఎన్నికల ముందు రైతు లకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని, అదే విధంగా షరతులు లేకుండా అర్హులైన వారందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని,రైతు భరోసా,పంట బీమా, రైతు పథకాలు, ప్రభుత్వం ప్రీమియం చెల్లించి అమలు చేయాలని, రైతులకు అవసరమైనన్ని కొత్త రుణాలు ఇవ్వాలని,ధరణి సమస్యను పరిష్కరించాలని పోడు భూములకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులందరికీ పట్టాలి వాళ్ళని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఆగస్టు 15 నాటికల్లా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి చూపెడతానని చెప్పిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వాగ్దానం రాష్ట్రంలో ఇప్పటికీ అనేక రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని,రైతులందరూ రైతు వేదికలు,బ్యాంకులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కనబడుతుందని మండిపడ్డారు.ఈ రుణమాఫీ కాని పరిస్థితి ప్రభుత్వ లోపమా, బ్యాంకు ల లోపమా,అనేది అర్థం కావట్లేదని రుణమాఫీ కాని వారికి వెంటనే రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించాలి.20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని,కౌలు రైతులను గుర్తించి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని,వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయలు జీవన భృతిని వెంటనే అమలు చేయాలి జీవన వ్యాయానికి అనుగుణంగా పెంచాలి అని ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని అన్నారుగిరిజనులు , గిరిజనేర పేదలు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు 2006 అడవి హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏ ఐ పి కె ఎస్) మండల కార్యదర్శి కంగాల కన్నయ్య మండల నాయకులు కణితి జోగారావు కారం రాజులు సోడెం లక్ష్మడు కారం వెంకటేష్ కొమరం పెద్ద గంగారాజు పి వై ఎల్ నాయకులు కంగాల వెంకటేష్ వాసం పోతురాజు కొమరం పరమేష్ కణితి గోపాలరావు పి ఓ డబ్ల్యూ మండల నాయకులు కంగాల భూలక్ష్మి జెడ్డి అజితా జెడ్డి గంగమ్మ పూసం శారద తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతి హక్కుల దినోత్సవం జాడేది?

**- దళిత జాతి ప్రజల ఆవేదన..**

మాడ్గుల ఆగస్టు 30 (నిజం చెపుతాం):ప్రతి నెల చివరి శనివారంలో ఎస్సీ,ఎస్టీ కాలనీలలో నిర్వహించే దళిత జాతి హక్కుల దినోత్సవాన్ని సంబంధిత అధికారులు మరిచినట్టేనా? మాడ్గుల మండలంలోని ఆయా గ్రామాలలో ఎస్సీ,ఎస్టీ కాలనీలలో దళిత హక్కుల దినోత్సవం నిర్వహించిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని దళిత జాతి ప్రజలు,నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టి కాలనీలలో ఉన్నటువంటి పలు సమస్యలపై సంబంధిత అధికారులు కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.దళితులు విద్యా,ఉపాధి రంగాలపై అడుగులు వేసే విధంగా, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించవలసిన ఆవశ్యకతను అధికారులు దళిత జాతి ప్రజలకు వివరించి, ఆర్థికంగా, సామాజికంగా, ఆరోగ్యంగా బడుగు బలహీనవర్గాల ప్రజలను చైతనం చేయవలసిన నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దళిత జాతి నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివిధ శాఖల అధికారులు దళిత జాతి కాలనీలో ఇకనైనా దళిత హక్కుల దినోత్సవం నిర్వహించి దళిత జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి దళిత జాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను సంబంధిత అధికారులకు దళిత జాతి హక్కుల దినోత్సవం రోజైన తెలియజేస్తే ఆ సమస్యలు తొందరగా పరిష్కరిస్తారనే నమ్మకంతో ఉండేది కానీ ఆ నమ్మకం రోజు రోజుకు సన్నగిల్లుతుందని దళిత జాతి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.సంబంధిత అధికారులు తమపై వివక్షను చూపడం బాధాకరమని మునుముందు ఈ పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి మా ఆశయాలను నెరవేస్తారని దళిత జాతి ప్రజలు కోరుతున్నారు.

## మహేశ్వరంలో ఘనంగా పోచమ్మకు బోనాలు...





**- పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్, బిజెపి నాయకులు.**

మహేశ్వరం, ఆగస్టు 30 నిజం, న్యూస్ ప్రతినిధిమహేశ్వరంలో పోచమ్మ బోనాలు అత్యంత ఘనంగా వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగతో మహేశ్వరంలో ఎక్కడ చూసినా జన సముద్రం దర్శనమిచ్చింది. సాయంత్రం గ్రామం నడిబొడ్డున గల బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా బయలుదేరి పోచమ్మ దేవాలయం వద్ద నైవేద్యం సమర్పించి బోనాలతో మొక్కలు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలో వివిధ రకాల కళాకారులు బోనాల ఊరేగింపులో పాల్గొని ప్రజలను ఆకట్టుకున్నారు. రాత్రి మహేశ్వరం మండల కేంద్రం ఎటు చూసినా జనసంద్రంగా మారిపోయింది. మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. పోచమ్మ బోనాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ అందేల శ్రీరాములు యాదవ్ తోపాటు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక దర్శనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర ముదిరాజ్, కూన యాదయ్య, వత్తుల రఘుపతి, శివగంగా దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, గదగుటి జంగయ్య, బిక్షపతి, నారాయణ బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై స్పష్టత లేదు

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, ఆగస్టు 30 నిజం, న్యూస్ ప్రతినిధి:రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ పార్టీకి ఇప్పటివరకు చిత్తశుద్ధి లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం, కందుకూరు, బాలాపూర్ మండలాల వ్యవసాయ అధికారులతో కలిసి రైతు రుణమాఫీ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ పై వ్యవసాయ అధికారుల వద్ద సరైన సమాచారం లేదని ఆమె అన్నారు. వివరాలు అడుగుతే బ్యాంకర్లను అడగమని, బ్యాంకర్ల ను అడిగితే వ్యవసాయ అధికారులను అడగమని చెబుతున్నారే తప్ప వారి వద్ద ఎటువంటి స్పష్టత లేదని ఆమె తెలిపారు. రైతు రుణమాఫీ నీ పక్కదారి పట్టియ్యడానికే హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు తెరలేపుతుందని ఆమె విమర్శించారు. కోట్ల రూపాయల విలువ గల భూములను తాకట్టుపెట్టి లక్షల ల్లో రుణాలు తీసుకుంటే వాటి వివరాలు ప్రభుత్వం దగ్గర లేదా అని ఆమె ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేవరకు ఇదే రకంగా కాలయాపన చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఎంతమంది రుణం తీసుకున్నారు అనేదానిపై అధికారుల దగ్గర సరైన డేటా లేదని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ నుండి దృష్టి మరల్చా డానికే తెరపైకి హైడ్రా నాటకమాడుతున్నారని ఆమె అన్నారు. ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందని ఆమె అన్నారు. కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆమె అన్నారు. వంద రోజులలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి ఇప్పటికీ ఏ ఒకటి నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. 15 ఆగస్టు వరకు రైతు రుణమాఫీ ని చేస్తామని చెప్పి చేయలేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకోవాలని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ చైర్మన్లు మంచే పాండు యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి,డివిజన్ వ్యవసాయ సంచాలకులు సుధారాణి, మహేశ్వరం, కందుకూర్, బాలాపూర్ మండలాల వ్యవసాయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఎల్ఓసి అందజేత

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**



మాడ్గుల ఆగస్టు 30 ( నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన నీల కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.విషయం ఆ గ్రామ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి రెండు లక్షల ఎల్ఓసి ప్రొసీడింగ్ ను హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ రెడ్డి, కలకొండ తాజా మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,కట్ట శేఖర్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత భవాని మాత ఆశీర్వాదం ప్రజలపై ఉండాలి



కేశంపేట ఆగస్టు 30 నిజం చెపుతాం కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో భవాని మాత బోనాల ఉత్సవాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, చిన్నారులు భక్తిశ్రద్ధలతో అడవిలో బోనాలు చేసుకొని ఊరేగింపు గా వచ్చి గుడి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు, ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలందరూ సంతోషంగా పాల్గొన్నారు, బతుకమ్మా కోలాటాల ఆటలు ఆడారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాడిని ఉరి తీయాలి...




సంగారెడ్డి ఆగస్టు 30 (నిజం చెపుతాం)మహిళ సమైక్య అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కోల్కత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ హింస ఘటనపై బాధితురాలుకి జరిగిన అన్యాయం పైన, అత్యాచారం జరిపిన నిందితుడికి ఊరి శిక్షను తక్షణమే విధించాలని కోరుతూ మరియు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలని తెలుపుతూ లేఖను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని మండల సమాఖ్య అధ్యక్షులు,డీపీఎంయు సిబ్బంది,డిపిఎం లు రవీందర్, జయశ్రీ, మల్లేశం,శ్రీనివాస్ శ్రీమతి సిహెచ్ శ్రీదేవి,సమత,శివలక్ష్మి, వెంకట్ ,సత్యనారాయణ,టిక్య , ఏపిఎం లు సునీత,అనిత, జగదేవి,రేణుక సి సి లు జిల్లా సమైక్య అకౌంటెంట్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలి

**- కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్.**



మహేశ్వరం, ఆగస్టు 30 నిజం, న్యూస్ ప్రతినిధి:విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం ఫ్రీడమ్ కప్ 2024 ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహేశ్వరం జోనల్ సెక్రెటరీ రవి ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి మొత్తం 24 టీములు పాల్గొనగా అందులో మొదటి బహుమతి సాధించినటువంటి పాఠశాల బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ తుక్కుగూడ విన్నర్ గా, భాష్యం బ్లూమ్స్ రన్నర్గా నిలిచిందనీ అన్నారు. అనంతరం కార్యక్రమంలో పేట అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి , స్థానిక కౌన్సిలర్ బాదా వత్ రవి నాయక్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ..గ్రామీణ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయి క్రీడలు అవకాశం ఉందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇలాంటి ప్రోత్సాహకాన్ని టోర్నమెంట్ నిర్వహించడం వల్ల గ్రామీణ స్థాయి విద్యార్థులు వెలుగులోకి రావడం జరుగుతుందనీ పేర్కొన్నారు. ఇది ఒక మంచి అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ మాజీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి , మహేశ్వరం జోనల్ సెక్రెటరీ రవితోపాటు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, స్వామి, శేఖర్, ప్రమోదు, సురేష్, తేజ, బ్రిలియంట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం



మహేశ్వరం, ఆగస్టు 30 నిజం, న్యూస్ ప్రతినిధి: ఒక మహిళ అదృశ్యమైన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన వైభవ్ మోర్ గత మూడు సంవత్సరాల క్రితం బాలాపూర్ మండలం జల్పెల్లి గ్రామం శ్రీరామ్ కాలనీ లో నివాసం ఉంటున్నారు. ఎప్పటిలాగే భర్త ఇంటి నుండి ఉదయం ఉద్యోగానికి బయలుదేరి వెళ్ళాడు. ఆరోగ్యం బాగాలేదని భర్తను రమ్మని భార్య ఫోన్ ద్వారా సమాచారం అందించింది. ఈనెల 28న భార్య సమాచారం మేరకు భర్త సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి వచ్చి చూడగా భార్య కనిపించడం లేదు. ఇరుగుపొరుగున, బంధువుల వద్ద ఆయన భార్య ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.